# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి...

తెలుగు దినపత్రిక

సంపుటి : 6 | సంచిక : 197 | పేజీలు : 8 | వెల : రూ.2/- బుధవారం 12 ఆగస్టు 2026


Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం

- 132కు చేరిన మృతుల సంఖ్య
- శిథిలాల కింద పెద్ద సంఖ్యలో ప్రజలు
- సహాయక చర్యలు ముమ్మరం చేసిన ప్రభుత్వం


2లో

## జేపీసీ పరిశీలనకు ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు



న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 11 : వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎలాంటి చర్చలు లేకుండానే పలు బిల్లులపై మోదీ ప్రభుత్వం ఆమోద ముద్ర వేయించుకుంటుంది. సోమవారం లోక్ సభలో విదేశీ విరాళాల మిగతా2లో...


## సగర్వంగా హర్ ఘర్ తిరంగా

- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ పోస్ట్


2లో

# ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు

● 15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ ● ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలి ● అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 11 : సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ రాష్ట్రం 15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించి, ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రణాళిక విభాగం సమర్పించిన 2026 జులై ఆర్థిక నివేదికను పరిశీలించిన ఆయన, ప్రతి ప్రభుత్వశాఖ అత్యున్నత లక్ష్యాలను చేరుకునేలా వనరుల సమర్థ నిర్వహణ చేపట్టాలని సూచించారు. నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై జిల్లా, నియోజక వర్గం, మిగతా2లో...

## జార్ఖండ్ పేపర్ లీకులకు జవాబివ్వండి

● ఏం చర్యలు తీసుకున్నారో చెప్పండి ● పార్లమెంట్‌లో చర్చకు భయపడుతున్న రాహుల్ ● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



విశాఖపట్నం,మన జనప్రగతి ఆగస్టు 11 : జార్ఖండ్‌లో పర్వీస్ కమిషన్ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు తేలిందని.. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. వారిపైనా రబ్బర్ బుల్లెట్స్, లాఠీఛార్జి చేశారన్నారు. జెఎంఎం, కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడ నడుస్తోందని చెప్పారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ అయినట్లు తెలిసిన వెంటనే పరీక్ష రద్దు చేశామని, పిల్లల భవిష్యత్తును మిగతా2లో...



## సూపర్ ఎల్‌నినో ప్రభావంపై క్షేత్రస్థాయి పరిశీలన

- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

అనంతపురం,మన జనప్రగతి ఆగస్టు 11 : సూపర్ ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాలతో క్షేత్రస్థాయి పరిశీలన చేయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి పాలడుగు సత్యనారాయణతో మిగతా2లో...

## ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్

- మంత్రి అచ్చెన్నాయుడు



పాలకొల్లు, మన జనప్రగతి ఆగస్టు 11 : ఆక్వా రైతులకు ఇచ్చిన హామీ మేరకు జోన్, నాన్‌జోన్, 10 ఎకరాల పరిమితి లేకుండా అర్హులైన ప్రతి రైతుకూ యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందించే జీవో నెం.57ను రైతుల సమక్షంలో విడుదల చేశామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.పాలకొల్లులో నిర్వహించిన భారీ ఆక్వా రైతుల సభలో మంత్రి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో కూటమి ప్రభుత్వం 26 నెలల్లో ఎన్నికల హామీల్లో 99 శాతం అమలు చేసిందన్నారు.గత ప్రభుత్వంతో పోలిస్తే ఆక్వా విద్యుత్ సబ్సిడీని భారీగా పెంచామని, గత ఐదేళ్లలో సుమారు రూ.724 కోట్లు ఖర్చు చేయగా, కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే రూ.1,150 కోట్లు ఖర్చు మిగతా2లో...

## గోదావరి పుష్కరాలకు 210 కోట్ల నిధులు’



అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 11 : మహా కుంభమేళా మాదిరిగానే అఖండ గోదావరి మహా పుష్కరాలను నిర్వహించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. పుష్కరాల ఏర్పాట్ల కోసం రూ. 210 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2027లో నిర్వహించే గోదావరి మహా పుష్కరాల కోసం ‘అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్’ను ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగానే ఈ నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో 238 పాత, కొత్త పుష్కరఘాట్ల మిగతా2లో...

## ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

● యంగ్ ఇండియా స్కూల్స్ లక్ష్యం ● ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ వెల్లడి



హైదరాబాద్,మన జనప్రగతి ఆగస్టు 11 : యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ స్కూల్స్ వేగంగా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నా యని సీఎం వెల్లడించారు. ’భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో మిగతా2లో...


2లో

## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

● చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం ● యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలి ● నెల 14లోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలి ● ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదు ● సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలకు చెక్ ● ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల మేరకే నిర్ణయాలు ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# విషాదాన్ని మిగిల్సిన కొలంబియా భూకంపం

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 11 :** కొలంబియాలో భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. సోమవారం పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో ఏర్పడిన భూకంపం ధాటికి మరణించిన వారి సంఖ్య 132కు చేరింది. మరో 570 మంది గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. భూకంప కేంద్రం చోకో ప్రాంతంలోని శాన్ జోసె డెల్ పాల్మార్ సమీపంలో ఉన్నట్టు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంపం సుమారు 107 కిలోమీటర్ల లోతులో సంభవించింది. దీని ప్రకంపనలు కొలంబియాలోని కాలీ, పెరీరా, మానిజాలెస్, బొగోటా తదితర ప్రాంతాలతోపాటు పొరుగు దేశాల్లోనూ నమోదయ్యాయి. భూకంప ధాటికి అనేక ప్రాంతాల్లో భవనాలు కుప్పకూలాయి. కాలీలోని ఓ ఆసుపత్రిలో పీడియాట్రిక్, నియోనేటల్ విభాగాలు దెబ్బతిన్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న పలువురిని రక్షణ సిబ్బంది వెలికితీశారు. ఆసుపత్రుల్లోని కొంతమంది రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలీలోనే 30 శాతం వరకు ఆసుపత్రి నిర్మాణం దెబ్బతిన్నట్టు స్థానిక అధికారులు తెలిపారు. పెరీరా, కాలీ నగరాల్లో భవనాల కూలిపోవడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మానిజాలెస్‌లోని చారిత్రక కేథడ్రల్ టవర్ ఒకటి కూలిపోయింది. పలు ఇళ్లు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు కూడా దెబ్బతిన్నాయి. భూకంప తీవ్రత దృష్ట్యా కొలంబియా ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించింది. సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు సైనిక బలగాలను రంగంలోకి దించింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసుకురావడమే తమ తొలి ప్రాధాన్యమని అధ్యక్షుడు అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లా తెలిపారు. సైన్యం ప్రత్యేక శిక్షణ పొందిన రెస్క్యూ సిబ్బంది, శిథిలాల్లో చిక్కుకున్న వారిని గుర్తించే పరికరాలు, శునక దళాలను రంగంలోకి దించింది. రిమోట్ ప్రాంతాల్లో రహదారులు, సమాచార వ్యవస్థలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. భూకంపం కారణంగా పశ్చిమ కొలంబియాలోని పలు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. పెరీరా, మానిజాలెస్, ఆర్మేనియా, కార్టాగో, బ్యూనవెంచురా తదితర విమానాశ్రయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల వైద్య, ప్రభుత్వ విమానాలకు మాత్రమే అనుమతి ఇస్తున్నారు. మరోవైపు కొలంబియాకు సాయం చేసేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. ఈక్వెడార్ 47 మంది రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పొందిన శునకాలు, ప్రత్యేక పరికరాలను పంపేందుకు సిద్ధమైంది.

# ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు

(మొదటి పేజీ తరువాయి)

మండలాల వారీగా కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు. నివేదిక ప్రకారం.. 2025-26 రెండో త్రైమాసికంలో 10.7 శాతం, వాస్తవ వృద్ధిరేటులో 9.9 శాతంతో గత రెండేళ్లుగా జాతీయ సగటు కంటే మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. రంగాల వారీగా వ్యవసాయంలో 13.5 శాతం, పారిశ్రామికంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైంది. సాంకేతికత అనుసంధానంతో జీఎస్టీ వసూళ్లు 21శాతం పెరిగి రూ.13,282 కోట్లకు, సాధారణ ఎగుమతులు రూ.16,322 కోట్లకు చేరాయి. వీటితో పాటు ఎస్‌టీపీఐ ఎగుమతులు 32.2శాతం, వాణిజ్య వాహనాల నమోదు 51.6శాతం మేర పెరగ్గా, రూ.2.88 లక్షల కోట్ల మెగా ప్రాజెక్టుల పెట్టుబడుల గ్రౌండింగ్‌లో 75.4 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడైంది. ఎల్‌నినో సంక్షోభంలోనూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సానుకూల వృద్ధిని నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రాష్ట్రం 10.7 శాతం వృద్ధిరేటు నమోదు చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో 13.5 శాతం, పారిశ్రామిక రంగంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాధారణ ఎగుమతుల్లో రూ.16,322 కోట్లతో 10.5 శాతం మేర వృద్ధి నమోదైనట్లు వెల్లడించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కారణంగా జీఎస్టీ పన్ను వసూళ్లు.. 21 శాతం వృద్ధితో రూ.13,282 కోట్లకు చేరిందన్నారు. రూ.2.88 లక్షల కోట్ల భారీ, మెగా ప్రాజెక్టుల గ్రౌండింగ్, రూ.60 వేల కోట్ల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులతో 73.6 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ఈ సీజన్‌కు రాష్ట్రవ్యాప్తంగా 51.8 శాతం మేర లోటు వర్షపాతం నమోదైందన్నారు. 2023-24లో రియల్ జీఎస్డీపీ 6.5 శాతంగా ఉంటే 2025-26 ఏడాదికి 9.9 శాతానికి పెరిగినట్లు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ నిర్దేశిరచిన లక్ష్యాలను చేరుకునేలా అందుబాటులో ఉన్న వనరుల నిర్వహణ చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. అలాగే, సామాన్య ప్రజలపై అదనపు ధరల భారం పడకుండా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ వృద్ధి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఎల్‌నినో సంక్షోభం నేపథ్యంలో నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై సూచనాత్మక కంటిజెన్సీ ప్రణాళిక చేయాలన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా ప్రణాళికల విడుదల ద్వారా లక్ష్య సాధన సులువవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

# నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

**హైదరాబాద్,మన జనప్రగతి ఆగస్టు 11 :** భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో 22ఏ అంశంపై హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్- మలాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు, జిల్లా సబ్ రిజిస్ట్రార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిషేధిత ఆస్తుల(22ఏ) జాబితాకు సంబంధించి అపోహలను తొలగించేందుకు ప్రభుత్వం ఇప్పటి వరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే-అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఇందులో పొందుపరచాలని ఆదేశించారు.

# సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృతి
- మరో ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

**సంగారెడ్డి,మన జనప్రగతి ఆగస్టు 11 :** సంగారెడ్డి జిల్లాలో రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో మొత్తం 9మంది దుర్మరణం చెందారు. ఈ రెండు వేర్వేరు ప్రమాదాలు జిల్లాలో జరగడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద ఆటోను ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలవగా.. మరో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరంతా కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ కూలీలుగా గుర్తించారు. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం హుమనాబాద్ నుంచి జహీరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు కూలీలు వస్తూ ఉంటారు. ఆటోలో మొత్తం 14 మంది ఉన్నట్లు సమాచారం. ఆయిల్ ట్యాంకర్ హైదరాబాద్ వైపు నుంచి కర్ణాటకకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని రాజగిరికి చెందినవారిగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోనే జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కోహీర్ మండలం వెంకటాపూర్ కూడలి సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై ఓ కారు రోడ్డు డివైడర్ పైనుంచి అవతల వైపు ఎగిరి పడింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. నాలుగు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

(మొదటి పేజీ తరువాయి)

రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి' అంటూ ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు.

## జనగణమన తరహాలో

# వందేమాతరం

## - చట్టపరమైన రక్షణ

## బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 11 :** భారత జాతీయ గీతం 'జన గణ మన' తరహాలోనే 'వందేమాతరం'కు కూడా ఇకపై చట్టపరమైన రక్షణ లభించనుంది. 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ బిల్లు'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. 1971 నాటి బిల్లులోని సెక్షన్ 3ను సవరించడం ద్వారా 'వందేమాతరం'ను కూడా చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. జాతీయ గీతాన్ని అడ్డుకోవడం లేదా దాని గౌరవాన్ని భంగపరిచేలా వ్యవహరించడంపై చట్టపరమైన చర్యలకు అవకాశం ఉంటుంది. అయితే అదే స్థాయిలో వందేమాతరానికి ఇప్పటివరకు ప్రత్యేక రక్షణ లేదు. తాజా సవరణ వందేమాతరానికి కూడా చట్ట పరమైన రక్షణ కల్పించింది. ÷రిత్త చట్టం ప్రకారం 'వందేమాతరం' గానం జరుగుతున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా ఆ గానం చేస్తున్న సమూహానికి అంతరాయం కలిగించడం శిక్షార్హమైన నేరం. దీనికి మూడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంటుంది. వందేమాతరానికి చట్టపరమైన రక్షణ కల్పించే సవరణ బిల్లును పార్లమెంట్ గత నెలలో ఆమోదించింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. రాష్ట్రపతి ముర్ము సంతకం చేయడంతో బిల్లు ఇప్పుడు అధికారిక చట్టంగా అమల్లోకి వచ్చింది.

# ఇంద్రకీలాద్రిపై వరుణయాగం

## - 14నుంచి 16 వరకు హోమాలు

**విజయవాడ,మన జనప్రగతి ఆగస్టు 11 :** లోకకల్యాణార్థం, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం దగ్గర త్రయాహ్నిక వరుణ యాగాలు, వరుణ జపాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరిపించనుంది. ఈ మేరకు దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ప్రత్యేక వైదిక కార్యక్రమాలు నిర్వహించనుంది. దుర్గాఘాట్, పాత యాగశాల వేదికలుగా మూడురోజుల పాటు విశేష హోమాలు, జపాలు, ఘటాభిషేకాలు జరగనున్నాయి. ఇందుకోసం దేవాలయ అధికారులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో వర్షాలు లేకపోవడంతో వరుణయాగం నిర్వహించాలని తలపెట్టారు.

# జేపీసీ పరిశీలనకు ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

క్రమబద్ధీకరణ (ఎఫ్‌సీఆర్‌ఏ) సవరణ బిల్లు-2026పై విపక్షాలు పలు సందేహాలు లెవనెత్తిన పట్టించుకోకుండా హడవిడిగా ఆమోదించారు. దీంతో సదరు బిల్లుపై పలు రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లును వెనక్కి తీసుకోవాలని తమిళనాడు శాసనసభ మంగళవారం ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసింది. రాష్ట్రాలు, సంబంధిత వర్గాలతో విస్తృతంగా సంప్రదింపులు జరపాలని సూచించింది. మిజోరంలో వివిధ క్రైస్తవ మత విభాగాలకు చెందిన వేలాది మంది ఐజ్వాల్‌లో ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. మిజోరం కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. ఈ విమర్శల నేపథ్యంలో ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లుపై మోడీ సర్కార్ వెనక్కి తగ్గింది.విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ (ఎఫ్‌సీఆర్‌ఏ) సవరణ బిల్లు-2026ను సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపన్నుట్లు సమాచారం. కాగా, ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లును 2026 మార్చి 25న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఎఫ్‌సీఆర్‌ఏ నమోదు రద్దైన, స్వచ్ఛందంగా వదులుకున్న లేదా పునరుద్ధరణ పొందని సంస్థలకు చెందిన విదేశీ విరాళాలు, ఆస్తుల పర్యవేక్షణ, నిర్వహణ, వాటి భవిష్యత్ వినియోగానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం దీని లక్ష్యం. చట్టంలోని జరిమానా విధానంలో మార్పులు కూడా ఇందులో ప్రతిపాదించారు. ఎఫ్‌సీఆర్‌ఏ నమోదు రద్దు అయినప్పుడు లేదా పునరుద్ధరణ జరగనప్పుడు చర్చిలు, స్వచ్ఛంద సంస్థల ఆస్తులను స్వాధీనం చేసుకోవడం లేదా విక్రయించే పరిస్థితులు ఏర్పడతాయని నిరసనకారులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

# సగర్వంగా హర్ ఘర్ తిరంగా

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 11 :** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీమంగళవారం ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు. త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నట్లు మోదీ పేర్కొన్నారు.

# జార్ఖండ్ పేపర్ లీకులకు జవాబివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేశారని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న తేడా ఇదే అని చెప్పుకొచ్చారు.జార్ఖండ్‌లో ఎస్ఎస్‌సీ పేపర్ లీక్ వల్ల ఎంతో మంది యువత జీవితం రోడ్డుపాలవుతోందని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందన్నారు. కేంద్రంలో తప్పు జరిగిందని.. వెంటనే దాన్ని కరెక్ట్ చేశామని అన్నారు. రాహుల్ గాంధీ పిరికివారని.. అందుకే పార్లమెంట్‌కు రాకుండా పారిపోతున్నారని విమర్శించారు. పేపర్ లీక్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో జరిగిన పేపర్ లీకేజీలపై జగన్, షర్మిల ముందుకు రావాలన్నారు. వైసీపీ దిక్కుతోచని స్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. డీఎస్సీ పూర్తి పారదర్శకంగా జరిగిందని.. ఏం చేయాలో తెలియక వైసీపీ కావాలని రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. క్రీడా కోటాలో ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షుడు అన్నారు. వైసీపీ చేస్తున్న నిరసనలను ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో చేసినట్లు, తమ జీవితాలను నాశనం చేయొద్దని ఉద్యోగులు కూడా ఆందోళన చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని.. విశాఖలో అత్యధిక స్థానాల్లో కూటమి ప్రభుత్వం గెలుస్తుందని పీవీఎన్ మాధవ్ ధీమా వ్యక్తం చేశారు.

# సూపర్ ఎల్‌నినో ప్రభావంపై క్షేత్రస్థాయి పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

పాటు శాస్త్రవేత్తల బృందం అనంతపురంలో మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. దేశవ్యాప్తంగా సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ఏ మేరకు ఇబ్బందులు కలిగిస్తుందో పరిశీలనకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అనేక జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని మంత్రి తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాలు రైతు సేవా కేంద్రాల పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నాయని కేశవ్ చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ నుంచి క్షేత్రస్థాయి నివేదిక అందగానే యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.

# ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్

(మొదటి పేజీ తరువాయి)

చేసిందని తెలిపారు.ఆక్వా రంగం సీఎం చంద్రబాబు నాయుడి మానస పుత్రిక అని, బ్లూ ఎకానమీలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు, ఫీడ్ ధరలు, ఎగుమతుల సమస్యలు వంటి సవాళు ఉన్నప్పటికీ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.ఫీడ్ ధరల నియంత్రణకు రైతులు, పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఇష్టానుసారంగా ధరలు పెంచే అవకాశం ఉండదన్నారు. ఆక్వా యూనివర్సిటీ పనులను కూడా పాత బకాయిలు చెల్లిస్తూ తిరిగి గాడిలో పెడుతున్నామని తెలిపారు.వైసీపీ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ప్రభుత్వ పనితీరును వాస్తవాల ఆధారంగా అంచనా వేయాలని మంత్రి కోరారు. ఆక్వా రంగాన్ని కాపాడి రైతులను నిలబెట్టి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# గోదావరి పుష్కరాలకు 210 కోట్ల నిధులు'

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పనులు చేపడుతన్నారు.ఈ ఏడాది ఆరంభం జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకు ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా జరిగింది. దీని మాదిరిగానే మహా గోదావరి పుష్కరాలను నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. 'అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్'లో భాగంగా ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని పుష్కరఘాట్లను ఆధునీకరిస్తున్నారు. నదీ తీరాలను సుందరంగా తీర్చిదిద్దుతునున్నారు. ఈ పుష్కరాలకు ప్రధాన వేదిక అయిన రాజమండ్రి గోదావరి తీరాలను భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

# చిన్నారుల అభ్యసన సామర్థ్యాలే లక్ష్యం

**- దేవనకొండలో ప్రారంభమైన 'జ్ఞాన జ్యోతి' శిక్షణ కార్యక్రమం**



**దేవనకొండ మన జనప్రగతి ఆగస్టు 11 :-** చిన్నారుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి, వారికి నాణ్యమైన విద్యా ప్రోత్సాహం అందించేందుకు 'జ్ఞాన జ్యోతి' శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దేవనకొండ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది.అంగన్వాడీ కార్యకర్తలకు రెండు దశల్లో మొత్తం ఆరు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. మొదటి దశలో ఆగస్టు 11 నుంచి 13వ తేదీ వరకు, రెండో దశలో ఆగస్టు 22 నుంచి 24వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగనుంది.శిక్షణలో భాగంగా చిన్నారుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడం, నాణ్యమైన విద్యా ప్రోత్సాహం అందించడం, ఆటలుపాటల ద్వారా అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా మార్చడం వంటి అంశాలపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నారు. చిన్నారుల వయసుకు అనుగుణంగా విద్యా కార్యక్రమాలను రూపొందించడం, వారికి అనుకూలమైన అభ్యసన వాతావరణాన్ని కల్పించడం వంటి అంశాలపై శిక్షణ అందిస్తున్నారు.జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రతి చిన్నారికి మెరుగైన అభ్యసన వాతావరణం కల్పించేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సీడీపీఓ మద్దమ్మ, ఎంఈఓ ఉస్మాన్ భాషా, కేఆర్పీ మహబూబ్ బాషా సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డీఆర్పీలు, సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏనుగులను కాపాడుకుందాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు**




**వై.వి. పాలెం,మన జనప్రగతి ఆగస్టు 11:-** ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా ఆగస్టు 12న భాకరాపేట రేంజ్ పరిధిలోని యల్లమంద, ఉస్తికాయలపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏనుగుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రేంజ్ అటవీ క్షేత్రాధికారి ఎన్. వెంకటరమణ తెలిపారు.ఏనుగులు అటవీ పర్యావరణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఏనుగుల ఆవాసాల పరిరక్షణ, మనుషులుఏనుగుల మధ్య సంఘర్షణ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.పాఠశాలల్లో చిత్రలేఖన పోటీలు, అవగాహన సదస్సులు నిర్వహించి, విద్యార్థులతో ఏనుగుల పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించనున్నారు. అనంతరం యల్లమందలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో అటవీ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొననున్నారు.

# పంటలపై పురుగుల దాడి..అప్రమత్తం కావాలి

- రైతులు ముందస్తు నివారణ
- చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి సూచన




**దేవనకొండ మన జనప్రగతి ఆగస్టు 11:-** దేవనకొండ మండలంలోని గుండ్లకొండ, చెల్లెలా చెలిమల గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. ఉషారాణి అధ్యక్షతన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆముదం, కంది పంటలను రసం పీల్చే పురుగులు, లద్దె పురుగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.పురుగుల నివారణకు పంట తొలిదశలో జీవ ఆధారిత నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. వేప నూనె 15003000 పీపీఎం మందును లీటరు నీటికి 5 మిల్లీలీటర్ల చొప్పున వినియోగించాలని, ఎకరాకు పసుపు, నీలం, తెలుపు రంగుల జిగురు అట్టలను ఎనిమిది చొప్పున ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అలాగే పంటలు సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద బీమా ప్రీమియం చెల్లించని రైతులు ఆగస్టు 15వ తేదీలోపు ప్రీమియం చెల్లించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మల్లికార్జున, గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్గౌడ్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు వినయ్కుమార్, జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

# 3.5 కిలోలు గంజాయి స్వాధీనం..ఇద్దరు వ్యక్తుల అరెస్ట్



**చిట్వేలి మన జనప్రగతి ఆగస్టు 11:-** యువత భవిష్యత్తును రక్షించడం, కుటుంబాలను మాదకద్రవ్యాల దుష్ప్రభావాల నుండి కాపాడడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం తిరుపతి జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు అధ్వర్యంలో రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో రేణిగుంట సబ్-డివిజన్ వ్యాప్తంగా గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు మరియు విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని ఆయన తెలిపారు. చిట్వేలి మండల పరిధిలోని చెర్లోపల్లి బ్రిడ్జి సమీపంలో విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను కోడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, చిట్వేలి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, పోలీసు సిబ్బంది అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్లో నిందితుల వద్ద నుండి 3.5 కిలోల గంజాయి, 1,000 రూపాయలు నగదు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. చిట్వేలి మండలం వెంకటరాజు పల్లి గ్రామానికి చెందిన మోపూరి నవీన్ కుమార్ (27), రైల్వే కోడూరు మండలం వాకా రామ్మోహన్ రెడ్డి (25) లను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న నిందితుడు కోసం ప్రత్యేకంగా పోలీసులు అన్వేషణ ప్రారంభించారు.

# పిల్లల అభ్యసనంలో అంగన్వాడీలదే కీలక పాత్ర

**వేంపల్లి ఐసీడీఎస్ సీడీపీఓ వి.సునీత**

**ఆరు రోజుల జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం ప్రారంభం**

**ఆరోగ్యం,పోషణ,రక్షణపై ప్రత్యేక అవగాహన**



**వేముల మన జనప్రగతి ఆగస్టు 11:** పిల్లల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించడంలో అంగన్వాడీ కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని వేంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ వి. సునీత అన్నారు. జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సులో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖల సమన్వయంతో వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.పిల్లల భవిష్యత్ అభ్యసనానికి మొదటి ఎనిమిదేళ్లలోనే బలమైన పునాది పడుతుందని సీడీపీఓ తెలిపారు. జాతీయ విద్యా విధానం2020, నిపుణ్ భారత్2021 లక్ష్యాలకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో పిల్లలకు నాణ్యమైన అభ్యసన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందన్నారు.**వివిధ అంశాలపై శిక్షణ..** ఆరు రోజుల శిక్షణలో ఆధారశిల, నవచేతన, బోధనఅభ్యసన సామగ్రి, దూరవిద్య సందేశాలు, తల్లి జోక్య కార్డులు, ఆంగ్ల మాధ్యమ బోధన తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా ఆటలు, కార్యకలాపాల ద్వారా అభ్యసనను అందించే పద్ధతులను వివరించారు.**ఆరోగ్యం,పోషణపై అవగాహన..** చిన్నారుల ఆరోగ్యం, పోషణ, రక్షణ, సంరక్షణతో పాటు లింగ సున్నితత్వం వంటి అంశాలపై కూడా అంగన్వాడీ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను అంగన్వాడీ కేంద్రాల్లో సమర్థవంతంగా అమలు చేసి చిన్నారుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అధికారులు సూచించారు. మండల విద్యాశాఖ అధికారి రామచంద్రారెడ్డి, రఫీక్జాన్, నాగిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వనరుల వ్యక్తులు చంద్రశేఖర్రెడ్డి, ప్రసాద్రెడ్డి, మనోహర్రెడ్డి, ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్వైజర్ హసీనా పాల్గొన్నారు. వేముల మండలానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణకు హాజరయ్యారు.

# సవరమ్మ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, రేషన్ కార్డులు, పించన్ల సమస్యలు పరిష్కరించాలి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి నల్లమాల రామాంజనేయులు**





**పత్తికొండ మన జనప్రగతి ఆగస్టు 11:** పత్తికొండ పట్టణంలోని 18, 19వ వార్డుల పరిధిలో గల మడ్డిగేరి సవరమ్మ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, రేషన్ కార్డులు, పింఛన్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన "మార్పు కోసం ప్రచార పాదయాత్ర" ఐదో రోజు కొనసాగింది. ఇందులో భాగంగా నాయకులు కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి నల్లమాల రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్నా అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం, అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు నూతన పింఛన్లు అందించకపోవడం బాధాకరమన్నారు. పింఛన్లు అందక వృద్ధులు, వితంతువులు, వికలాంగులు కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాము కుటుంబాలకు భారంగా మారుతున్నామంటూ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ చేపడుతున్న లి"మార్పు కోసం ప్రచార పాదయాత్ర"లికు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కాలనీ ప్రజలు హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.సవరమ్మ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో మురుగునీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మించి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.పేదల సమస్యలు పరిష్కరించే వరకు సీపీఐ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తిమ్మయ్య, గురుదాస్, కారన్న, పట్టణ సహాయ కార్యదర్శి ఎన్.కె. సుంకన్న, ఏఐటీయూసీ నాయకులు రంగన్న, శాఖ కార్యదర్శి ఇలియాస్ భాష, శంకర్, నాగేంద్రయ్య తదితరులు, పార్టీ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా 100 మీటర్ల జాతీయ పతాకంతో తిరంగా ర్యాలీ.

**దేశభక్తి, జాతీయ ఐక్యతకు చాటి చెప్పిన కర్నూలు ప్రజలు.**

**డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు.**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 11:-** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు సారథ్యంలో మంగళవారం కోట్ల సర్కిల్ నుంచి కొండారెడ్డి కోట వరకు 100 మీటర్ల జాతీయ పతాకంతో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జాతీయ జెండాపై తమ గౌరవాన్ని, దేశభక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు క్రాంతి నాయుడు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం అనేక మంది మహనీయుల త్యాగాల ఫలితమని, వారి త్యాగాలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం మరియు దేశ ఐక్యతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు.100 మీటర్ల తిరంగా కేవలం ఒక జాతీయ పతాకం మాత్రమే కాదని, దేశంలోని భిన్నత్వంలో ఏకత్వానికి, స్వాతంత్ర్య స్ఫూర్తికి, భారత రాజ్యాంగ విలువలకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు, యువత దేశ భవిష్యత్తుకు కీలకమని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంత, రాజకీయ భేదాలకు అతీతంగా "ఒక జెండా ఒక దేశం ఒకే భారతం" అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.కర్నూలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరంగా ర్యాలీని విజయవంతం చేసినందుకు డీసీసీ అధ్యక్షుడు అడ్వ. క్రాంతి నాయుడు బోయ ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు పగడాల ఆనంద్ బాబు, నవ్యాంధ్ర విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లెపోగు రాజు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ సిటీ అధ్యక్షులు డాక్టర్ అలీ ఖాన్, విద్యార్థి సంఘాల నాయకులు ఇమాంవళి, బాల మద్దయ్య, రాము, విజయ భాస్కర్, డిసిసి కమిటీ నాయకులు షేక్ మాలిక్ భాష, వెల్దుర్తి శేషయ్య, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, వార్డు ఇన్చార్జిలు షేక్ షబ్బీర్, జావీద్ భాష మొదలగువారు పాల్గొన్నారు.




# వైద్య విద్యార్థిని ప్రియాంక మరణంకు సంఘీభావంగా రంగరాయ విద్యార్థుల శాంతి ర్యాలీ

**కాకినాడ మన జనప్రగతి ఆగస్టు 11:-** వైద్య విద్యార్థిని డాక్టర్ ప్రియాంక మృతి చాలా బాధాకరమంటూ రంగరాయ వైద్య కళాశాల విద్యార్థులు మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం వైద్య విద్యార్థులు మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న డాక్టర్ ప్రియాంక మరణం తమను తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ విజయ్ శేఖర్ మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న డాక్టర్ ప్రియాంక మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని అలాగే ప్రియాంక ఆత్మకు శాంతి చేకూరాలని ఈ మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించి ఇటువంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి వారిని కఠినంగా శిక్షించాలని విద్యార్థులు తరఫున డాక్టర్ విజయ్ శేఖర్ డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో డాక్టర్ తనుజ ,డాక్టర్ అశ్విన్, డాక్టర్ సింధుజ, డాక్టర్ రమేష్ ,తదితర వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి సేవలో పుష్పనగేష్



**పటాన్ చెరువు మన జనప్రగతి ఆగస్టు 11:-** నియోజకవర్గం లోని బీరంగూడ డివిజన్‌లో ఉన్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం లో రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు పొందుతూ ఆలయ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## వెలిగల్లు ప్రాజెక్ట్ కుడి కాలువకు 13న నీటి విడుదల



**గాలివీడు మన జనప్రగతి ఆగస్టు 11:-** వెలిగల్లు ప్రాజెక్ట్ కుడి కాలువ నుండి ఈ నెల 13న గురువారం ఉదయం 9 గంటలకు నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఏఈ . ఎం సాంబశివుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నీటిని విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమానికి పత్రికా విలేకరులు, రాజకీయ నాయకులు, ప్రతినిదులు, ప్రజలు, అందరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. రైతులకు సాగునీరు అందించడంలో ఈ నీటి విడుదల కీలకంగా నిలవనుంది అని వివరించారు.

## రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ

**జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డా., ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి, మన జనప్రగతి ఆగస్టు 11:-** రైల్వే ప్రాజెక్ట్,భూసేకరణ, జాతీయ రహదారులు పనులు శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.

## రైతులు పంట నమోదు తప్పనిసరి చేయాలి

**- వ్యవసాయ అధికారి అంగోత్ రమేష్**




**లింగాల మన జనప్రగతి ఆగస్టు 11:-** పొలం పిలుస్తోందిలో భాగంగా మంగళవారం పార్నపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ రైతులు మండల వ్యాప్తంగా పంటలు సాగు చేసిన ప్రతి ఒక్క రైతు విధిగా పంట నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు. అలాగే పార్నపల్లి గ్రామంలో వరి పంట దాదాపుగా 250 ఎకరాలు సాగులో ఉన్నందున ప్రతి రైతు కూడా వరి పంటకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఎకరానికి 85 రూపాయలు చొప్పున ఈ నెల 15 వ తేదీ వరకు తుది గడువు ఉన్నందున ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని తెలియచేశారు. అదేవిధంగా గ్రామంలో జరుగుతున్న పంట నమోదును మండల వ్యవసాయ అధికారి రమేష్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసి పంట నమోదును త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి వరి పంటను పరిశీలించి ఎల్నినో మీద రైతులకు అవగాహన కల్పించారు. రైతు సేవ కేంద్ర సిబ్బంది పవన్ , మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## డీఎస్సీపై వైసీపీ ఆరోపణలు అనవసరం: మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి మన జనప్రగతి ఆగస్టు 11:-** డీఎస్సీ విషయంలో వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి డీఎస్సీపై చర్చించాలని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన మంత్రి.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు రోజుకో ఆరోపణ చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ద్వారా 16,300 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీ చేయని వారు ఇప్పుడు డీఎస్సీపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని రవీంద్ర విమర్శించారు. ఐదేళ్ల పాటు డీఎస్సీ పేరుతో యువతను మోసం చేశారని, యువతను నిర్వీర్యం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిదేనని ఆరోపించారు. డీఎస్సీపై వైసీపీ నిర్వహిస్తున్న ఆందోళనల్లో వాస్తవంగా డీఎస్సీ అభ్యర్థులు కనిపించడం లేదని మంత్రి అన్నారు. రైతుల సమస్యలపై కార్యక్రమాలు నిర్వహించినప్పుడు కూడా రైతులు కనిపించరని విమర్శించారు. బైక్ ర్యాలీలు, నిరాహార దీక్షల పేరుతో వైసీపీ నేతలు రాజకీయ డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని రవీంద్ర తెలిపారు. పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. యువతకు ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. డీఎస్సీ నిర్వహణకు సంబంధించి 350 కేసులు వేశారని, వైసీపీ నేతలు దాఖలు చేసిన కేసులను కోర్టులు కొట్టివేసినప్పటికీ ఆందోళనల పేరుతో రోడ్లపైకి వచ్చి రాజకీయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మంత్రి విమర్శించారు. ఉపాధ్యాయుల జీవితాలతో ఆడుకుంటే తగిన గుణపాఠం తప్పదని జగన్‌రెడ్డిని ఉద్దేశించి రవీంద్ర వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలకు డీఎస్సీపై మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. రాష్ట్ర ప్రతిష్టకు భంగం కలిగించేలా ఆందోళనలు, నిరసనలు చేపట్టడం సరికాదని మంత్రి పేర్కొన్నారు.

## రీసర్వేతో రైతుల భూసమస్యలకు చెక్

**- హద్దులు, రికార్డుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి: బీటెక్ రవి**



**పులివెందుల మన జనప్రగతి ఆగస్టు 11:-** రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టాలని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కోరారు. మంగళవారం పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో కనంపల్లె, ఎర్రిపల్లె గ్రామాలకు చెందిన రైతుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను రెవెన్యూ అధికారులు స్వయంగా పరిశీలించారు. భూముల హద్దులు, రికార్డులు, హక్కులకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటిని ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించారు. రీసర్వే ప్రక్రియలో భాగంగా సమస్యలను పరిష్కరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. **అర్హులైన నిరుపేదలకు భూములు** భూములు లేని అర్హులైన నిరుపేదలను గుర్తించి, అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూములు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. అర్హత ఉన్నప్పటికీ భూములు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. **ప్రతి రైతుకు న్యాయం జరగాలి** రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకున్న బీటెక్ రవి మాట్లాడుతూ.. రీసర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి భూముల హద్దులు, రికార్డులకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో, తహశీల్దార్, రెవెన్యూ అధికారులు, సంబంధిత సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు, కనంపల్లె, ఎర్రిపల్లె గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సీఐ శ్రీరామ్‌పై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

**• అమానుష దాడి, అక్రమ నిర్బంధంపై సమగ్ర విచారణ జరిపించాలని వంగల గోవర్ధన్ రెడ్డి వినతి**



**పులివెందుల మన జనప్రగతి ఆగస్టు 11:-** సీఐ శ్రీరామ్ తనపై అమానుషంగా దాడి చేసి, చట్టవిరుద్ధంగా నిర్బంధించారని ఆరోపిస్తూ వంగల గోవర్ధన్ రెడ్డి జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు కమిషన్ సభ్యురాలు సయాని విజయ భారతి సమక్షంలో వినతిపత్రం సమర్పించి, తనకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తనను ఎటువంటి చట్టపరమైన కారణాలు, నిబంధనలు పాటించకుండా అదుపులోకి తీసుకున్నారని గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. నిర్బంధ సమయంలో తనపై శారీరకంగా దాడి చేయడంతో పాటు మానసికంగా వేధింపులకు గురిచేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. పోలీసు అధికారుల చర్యలపై సమగ్ర విచారణ నిర్వహించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కమిషన్‌ను కోరారు. తనపై జరిగినట్లు ఆరోపిస్తున్న దాడి, నిర్బంధానికి సంబంధించిన అంశాలను పరిశీలించి, బాధ్యులుగా తేలిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే తనకు న్యాయం జరిగేలా మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకుని తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్రజల హక్కులను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలోనే తనపై మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిగితే ఘటనకు సంబంధించిన వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. కాగా, వంగల గోవర్ధన్ రెడ్డి చేసిన ఆరోపణలపై సంబంధిత పోలీసు అధికారుల వివరణ, కమిషన్ తదుపరి చర్యలు వెలువడాల్సి ఉంది. ఈ ఫిర్యాదు నేపథ్యంలో స్థానికంగా చర్చ నెలకొంది.

## అఖిల భారత పోలీస్ గేమ్స్‌లో కడప పోలీసుల ప్రతిభ



**కడప మన జనప్రగతి ఆగస్టు 11:-** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి వేదికగా జూలై 23 నుంచి 30 వరకు నిర్వహించిన 11వ అఖిల భారత పోలీస్ గేమ్స్2026లో కడప జిల్లా పోలీస్ సిబ్బంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. క్రీడల్లో ప్రతిభ చాటిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ప్రొద్దుటూరు 111 టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ పి. శివకుమారి పెంచాక్ సిలాట్ క్రీడలో ఓపెన్ 2 ఓవర్ 100 కిలోల విభాగంలో రజత పతకం సాధించారు. జాతీయ స్థాయి పోటీల్లో పతకం సాధించి జిల్లా పోలీస్ శాఖకు ఆమె గర్వకారణంగా నిలిచారని ఎస్పీ ప్రశంసించారు. అదేవిధంగా ప్రొద్దుటూరు 11 టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎస్. మహబూబ్ బాషా, ప్రొద్దుటూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ ఎస్.పీ. మహబూబ్ బాషా తైక్వాండోలోని పూమ్సె విభాగంలో క్వార్టర్ ఫైనల్ వరకు చేరుకుని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ క్రీడాకారుల విజయాలు కడప జిల్లా పోలీస్ శాఖతో పాటు ప్రొద్దుటూరు పోలీస్ సబ్ డివిజన్‌కు గర్వకారణమని అన్నారు. వారి కృషి, పట్టుదల, క్రీడా ప్రతిభ ఇతర పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ బి. రమణయ్య, ఏఆర్ డీఎస్పీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు

**పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక నిఘా: ఇన్‌చార్జి కలెక్టర్ శివ్ నారాయణ శర్మ**




**మదనపల్లె మన జనప్రగతి ఆగస్టు 11:-** అన్నమయ్య జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. 'ఆపరేషన్ వజ్ర' కింద తనిఖీలు ముమ్మరం చేయాలని, పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై నిఘా పెట్టాలని ఆదేశించారు. ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 26 నుంచి ఇప్పటివరకు 7 కేసుల్లో 206 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 33 మంది నిందితులను గుర్తించి, 26 మందిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. గంజాయి అక్రమ రవాణా నెట్‌వర్క్‌లపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. విద్యాశాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో 'ఈగల్ క్లబ్స్' ద్వారా ప్రతి నెలా పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

## ఎర్రచందనం అక్రమ రవాణాకు బీజాలు వేసింది వైసీపీ ప్రభుత్వమే

**• కూటమి ప్రభుత్వంలో అక్రమ రవాణాపై ఉక్కుపాదం**



**గాలివీడు మన జనప్రగతి ఆగస్టు 11:-** గాలివీడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి వెంకట శివారెడ్డి, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, వైసీపీ హయాంలో అక్రమాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది, తోట వెంకటాద్రి రాజకీయ నేపథ్యంపై వైసీపీ సమాధానం చెప్పాలి. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సింది పోయి, అక్రమార్కులకు రాజకీయ అండదండలు అందించారనే ఆరోపణలు వెల్లువెత్తాయని, ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో తోట వెంకటాద్రి పట్టుబడిన నేపథ్యంలో వైసీపీ నాయకులు చేస్తున్న రాజకీయ విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఆయన అన్నారు. తోట వెంకటాద్రి గతంలో వైసీపీతో అనుబంధం ఉన్న వ్యక్తి అని, ఇటీవల వైసీపీ నుండి టీడీపీలోకి వచ్చిన పలువురిలో ఆయన కూడా ఉన్నారని పేర్కొన్నారు, వైసీపీ హయాంలో అక్రమాలకు రక్షణ లభించిందనే భావనతో వ్యవహరించిన వారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టం ముందు అందరూ సమానమే అన్నది తెలుసుకోవాలి అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అవినీతి, అక్రమాలు, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎర్రచందనం వంటి విలువైన అటవీ సంపదను అక్రమంగా తరలించే వారెవరైనా, వారికి రాజకీయ సంబంధాలు ఉన్నా లేకపోయినా చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో జరిగిన తప్పులను కూటమి ప్రభుత్వానికి ఆపాదించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని ఆయన విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు ముందుగా తమ హయాంలో ఎర్రచందనం అక్రమ రవాణాపై తీసుకున్న చర్యలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంలో విఫలమై, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంటే రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. టీడీపీ కుటుంబ సభ్యులకు గానీ, ఆయన అనుచరులకు గానీ అవినీతి, అక్రమాలకు పాల్పడాలని ఆయన ఎప్పుడూ ప్రోత్సహించలేదు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని కాపాడే సంస్కృతి మా నాయకుడిది కాదు అని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చట్టపరమైన చర్యలను రాజకీయ కక్షగా చిత్రీకరించడం వైసీపీ నేతల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని, లేనిపోని ఆరోపణలు చేస్తే తగిన రాజకీయ సమాధానం చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, వైసీపీ హయాంలోని అవినీతిఅక్రమాల రాజకీయాలకు స్వస్తి పలికి, కూటమి ప్రభుత్వం చట్టబద్ధ పాలనకు నాంది పలికిందని అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తిని కాపాడటం కాదు.. చట్టం తన పని తాను చేసుకునేలా చేయడమే కూటమి ప్రభుత్వ విధానం. ఇదే చంద్రబాబు నాయుడు పాలనకు, వైసీపీ పాలనకు ఉన్న తేడా" అని కసిరెడ్డి వెంకట శివారెడ్డి పేర్కొన్నారు.

# నిరుద్యోగులతో వైసీపీ రాజకీయం తగదు

## గతంలో ఏం చేశారో చెప్పాకే ధర్నాలు చేయాలి

## బీజేపీ పులివెందుల మండల అధ్యక్షుడు వై.నవీన్



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 11:-** ఆంధ్రప్రదేశ్‌లో ఏపీ డీఎస్సీ అంశంపై వైఎస్సార్‌సీపీ నిర్వహిస్తున్న ధర్నా ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ కార్యక్రమంగా మాత్రమే ఉందని బీజేపీ పులివెందుల మండల అధ్యక్షుడు వై.నవీన్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఆయన పులివెందులలో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తుకు సంబంధించిన డీఎస్సీ వంటి కీలక అంశాలను స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం సరికాదని హితవు పలికారు. నిరుద్యోగ యువత సమస్యలపై వైఎస్సార్‌సీపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే,కేవలం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధర్నాలు చేయడం కాదని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాలు,డీఎస్సీ విషయంలో తీసుకున్న నిర్ణయాలపై వైఎస్సార్‌సీపీ ముందుగా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్ల పాలనలో నిరుద్యోగ యువత ఎదుర్కొన్న నష్టాలకు, సమస్యలకు వైఎస్సార్‌సీపీ నాయకత్వమే జవాబుదారీగా ఉండాలని స్పష్టం చేశారు. **కూటమి ప్రభుత్వంలోనే పారదర్శకత** ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగేలా పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటోందని నవీన్ తెలిపారు.రాబోయే డీఎస్సీ నియామక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకతకు,మెరిట్‌కు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ, అర్హత కలిగిన ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగేలా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని నవీన్ పేర్కొన్నారు.

# కోతి సమాధి ఆంజనేయ స్వామి ఆలయంలో విశేష పూజలు

## - ప్రత్యేక అలంకారంలో అభయ ఆంజనేయ స్వామి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 11:-** పులివెందుల పార్నపల్లి రోడ్డు సమీపాన కొలువైయున్న కోతి సమాధి అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధ లింగస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు,ఆకు పూజ, సింధూర పూజ,ఆంజనేయ స్వామి అష్టోత్తర శతనామావళి తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. అనంతరం ఉభయదారులకు భక్తులకు సంకల్ప పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు శ్రీనివాసన్ రెడ్డి, అర్చకులు సిద్ధ లింగస్వామి మాట్లాడుతూ రానున్న శ్రావణమాసాన్ని పురస్కరించుకుని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రతి శనివారం మంగళవారాలలో భక్తిశ్రద్ధలతో స్వామివారికి విశేష పూజలు,అభిషేకాలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,కావున భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని పిలుపునిస్తూ, భక్తులు ఎవరైనా శ్రావణమాసంలో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించదలచిన వారు ఆలయ అర్చకులు సిద్ధ లింగస్వామి సంప్రదించవలెను తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.


# డీఎస్సీపై రాజకీయ దుష్ప్రచారం మానుకోవాలి

## - నిరుద్యోగ యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతగా వ్యవహరించాలి: ఐటీడీపీ సాయి రాజు



**వీరబల్లి,మన జనప్రగతి ఆగస్టు 11: -** డీఎస్సీ నియామకాల అంశాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చకుండా నిరుద్యోగ యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాజంపేట ఐటీడీపీ జనరల్ సెక్రటరీ సాయి రాజు కోరారు. డీఎస్సీ పేరుతో వైసీపీ నాయకులు నిర్వహిస్తున్న ర్యాలీలపై స్పందించిన ఆయన అభ్యర్థుల్లో అనవసర ఆందోళనలు కలిగించే ప్రచారానికి దూరంగా ఉండాలని సూచించారు. డీఎస్సీకి సంబంధించి ప్రభుత్వం, సంబంధిత శాఖలు విడుదల చేసే అధికారిక సమాచారాన్నే అభ్యర్థులు ప్రామాణికంగా తీసుకోవాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజంపేట నియోజకవర్గంలో భూ వ్యవహారాలు, ఇసుక రవాణా తదితర అంశాలపై వచ్చిన ఆరోపణలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని సాయి రాజు అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గత ఐదేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరాలు తెలియజేయాలని సూచించారు. **యువతకు ప్రాధాన్యత** చంద్రబాబులోకేష్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్య, ఉపాధి, యువతకు అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని సాయి రాజు తెలిపారు. ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. డీఎస్సీ అభ్యర్థులు ఎలాంటి అపోహలకు గురికాకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సాయి రాజు కోరారు.

# ఫిన్లాండ్ శిక్షణకు పరిమళ జ్యోతి ఎంపిక



**పోరుమామిళ్ల/ కాశినాయన మన జనప్రగతి ఆగస్ట్ 11:-** కాశినాయన మండలం రెడ్డి కొట్టాల జెడ్పిహెచ్ పాఠశాల ఉపాధ్యాయుని బండి పరిమళ జ్యోతిని ఫిన్లాండ్ దేశంలో జరిగే ఉపాధ్యాయ శిక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. ఆమె ఆగస్టు 15న ఫిన్లాండ్ వెళ్ళనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందుకున్నారు. ప్రాథమిక స్థాయిలో అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, అభ్యాస నైపుణ్యాలను బలోపేతం చేయడానికి ఆగస్టు 17 నుండి 26వ తేదీ వరకు ఫిన్లాండ్ లోని తుర్కు యూనివర్సిటీ లో జరిగే ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. 2025 సెప్టెంబర్ 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బండి పరిమళ జ్యోతి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న విషయం విధితమే. కడప జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన పరిమళ జ్యోతిని జిల్లా విద్యాశాఖ అధికారి డా.శంషుద్దీన్, కాశి నాయన మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ షఫీ, నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాకా చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు,చట్ట సవరణే ధ్యేయం

## ఈ నెల 13న కేంద్ర విద్యాశాఖ మంత్రితో వైఎస్సార్‌సీపీ బృందం భేటీ

## భేటీలో పాల్గొనున్న ముఖ్య ఉపాధ్యాయ సంఘాల నేతలు

**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 11:** రాష్ట్రంలో ఇప్పటికే విధుల్లో ఉన్న (ఇన్-సర్వీస్) ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ ) నుండి పూర్తి మినహాయింపు కల్పించడం లేదా చట్ట సవరణ చేయడం అనే ప్రధాన డిమాండ్‌పై ఢిల్లీ వేదికగా కీలక భేటీ జరగనుంది. వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చొరవతో,కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 13న కేంద్ర విద్యాశాఖ మంత్రితో ఈ ప్రత్యేక సమావేశం ఖరారైంది. ఉద్యోగాల్లో కొనసాగుతున్న వేలాది మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు,ఇతర సర్వీస్ ప్రయోజనాల కోసం మళ్లీ టెట్ రాయాల్సి రావడం తీవ్ర ఇబ్బందికరంగా మారిందని ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. కేవలం సాధారణ నిబంధనల్లో సవరణలు కాకుండా,ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి శాశ్వత మినహాయింపు ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేయాలని ఈ భేటీలో కోరనున్నారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ సభ్యులతో పాటు రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు,ముఖ్య ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొని సమస్య తీవ్రతను కేంద్రానికి వివరించనున్నారు. ఈ భేటీ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కల్పలత,చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి మరియు ఉపాధ్యాయ సంఘాల నేతలు కేశవరపు జాలి రెడ్డి (ఏపివైఎస్‌ఆర్టిఏ రాష్ట్ర అధ్యక్షుడు),షేక్ జంషీద్ (ఏపివైఎస్‌ఆర్టిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)సీకే వెంకటనాథ రెడ్డి (ఏపివైఎస్‌ఆర్టిఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్)పోచంరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి (ఏపివైఎస్‌ఆర్టిఏ రాష్ట్ర గౌరవాధ్యక్షులు)సింగారెడ్డి అమరనాథ రెడ్డి (ఏపివైఎస్‌ఆర్టిఏ కడప జిల్లా అధ్యక్షుడు)ఎన్.సంగమేశ్వర రెడ్డి (ఎస్టియూ కడప జిల్లా అధ్యక్షుడు & ఫ్యాప్టో కడప జిల్లా అధ్యక్షుడు) పాల్గొంటున్నారు. ఈ భేటీ ద్వారా సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న టెట్ మినహాయింపు సమస్యకు కేంద్రం నుండి సానుకూల పరిష్కారం లభిస్తుందని,దీనివల్ల రాష్ట్రంలోని వేలాది మంది ఉపాధ్యాయులకు లబ్ధి చేకూరుతుందని ఉపాధ్యాయ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# ఎర్రబల్లె కొత్తపల్లిలో విషాదం

- కుటుంబ కలహాలతో హరికృష్ణ ఆత్మహత్య
- హరికృష్ణ భౌతికకాయానికి బీటెక్ రవి నివాళి
- హరికృష్ణ కుటుంబానికి అండగా ఉంటామని టీడీపీ నాయకుల భరోసా




**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 11:** పులివెందుల మండల పరిధిలోని ఎర్రబల్లె కొత్తపల్లి ఎస్సీ కాలనీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మంద హరికృష్ణ అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ దుర్ఘటన గురించి సమాచారం తెలిసిన వెంటనే పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి,తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి,వేంపల్లె టీడీపీ ఇన్‌చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతి చెందిన మంద హరికృష్ణ భౌతికకాయానికి నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులను పరామర్శించి,ధైర్యం చెప్పారు. ఈ ఊహించని కష్టసమయంలో అధైర్యపడవద్దని,హరికృష్ణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులతో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి పిల్లలను 5 సంవత్సరాల తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

- జ్ఞాన జ్యోతి అంగన్వాడి కార్యకర్తల శిక్షణ తరగతుల్లో ఎంఈఓ లు, జె, సునీత, బి,సునీత,





**చెన్నూరు, మన జనప్రగతి ఆగస్టు 11:** ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న పిల్లలను ఐదు సంవత్సరాలు దాటిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అంగన్వాడీ కార్యకర్తలు పనిచేయాలని చెన్నూరు మండల విద్యాశాఖ అధికారి 1, జె,సునీత,2, బి సునీత కోరారు, "జ్ఞాన జ్యోతి" మూడు రోజులు పాటు జరిగే అంగన్వాడి కార్యకర్తల శిక్షణా తరగతులను మంగళవారం చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి, ఐ సి డి ఎస్ ఇంచార్జి సిడిపిఓ వై గుర్రమ్మ జ్యోతి ప్రజ్వలన చేశారు, ఎంఈఓ లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు, అంగన్వాడి కేంద్రాల్లో రెండో భాష ఇంగ్లీష్ లో చేర్చడం జరిగిందని ఇంగ్లీషులోనే పిల్లలకు బోధన చేయాలని సూచించారు, జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులు అంగన్వాడీ కార్యకర్తలకు ఎంతో దోహదపడతాయని తెలిపారు, ఐసిడిఎస్ ఇన్చార్జి సిడిపిఓ వై గురమ్మ మాట్లాడుతూ జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ శిక్షణ మూడు రోజులు పాటు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ఇంగ్లీషులో పరిచయం ఆధార్ శిల నవ చేతన లింగ భావన ఆహార పోషణ పిల్లల సంరక్షణ ఆటల పోటీలు చిత్ర పోటీలు వాటి గురించి శిక్షణలో ముఖ్య ఉద్దేశం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో వరప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నదేవి రిసోర్స్ పర్సన్స్, కె వెంకటేశ్వర్ రెడ్డి ఓ అనిత ఇన్చార్జి ఐ సి డి సూపర్వైజర్ రెడ్డమ్మ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు,

# అంగన్‌వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి 2.0,3.0 శిక్షణ

**సిద్ధవటం మన జనప్రగతి ఆగస్టు 11:-** సిద్ధవటం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి 2.0, 3.0 120 రోజుల సర్టిఫికెట్ కార్యక్రమంలో భాగంగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిఒచారు. ఎగువపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమం ఎంఈఓ నాగరత్న, ఐసీడీఎస్ కడప అర్బన్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఎం. సుగుణ (ఎఫ్ఏసీ) ఆధ్వర్యంలో జరిగింది. శిక్షణలో భాగంగా ఆధారశిల,నవచేతన, టీ.ఎల్ ఎం.ఆర్.ఎల్.ఎం.,మదర్ ఇంటర్వెన్షన్ కార్డులు, ఆంగ్ల మాధ్యమ పరిచయం,సమ్మిళిత విద్య, లింగ భావన,ఆహారంపోషణ, చిన్నారుల సంరక్షణ తదితర అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు సునీత, రాజంపేట ఎస్‌జీటీ బి.పురుషోత్తం,కొత్తపల్లె ఎస్‌జీటీ పి. ఇలియాస్,వెంకటాయపల్లె ఎస్‌జీటీ సంజీవ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్. శ్రీ విద్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎగువపేట విద్యార్థి ఎంపిక

## - అభినందించిన ఉపాధ్యాయులు



**సిద్ధవటం మన జనప్రగతి ఆగస్టు 11:-** మండల పరిధిలోని ఎగువపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి దాసరి అఖిలేష్ ప్రతిష్టాత్మక నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ కు ఎంపికయ్యాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి ప్రతిభతో స్కాలర్‌షిప్ సాధించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సునీత పేర్కొన్నారు. ఎన్ఎంఎంఎస్ పథకం కింద ఎంపికైన విద్యార్థికి ప్రభుత్వం ఏడాదికి రూ.12 వేల చొప్పున నాలుగేళ్ల పాటు స్కాలర్‌షిప్ అందజేస్తుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అఖిలేష్‌ను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఉపాధ్యాయులు రామమూర్తి, దత్తాత్రేయతో పాటు పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థి విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

## - హిజ్రాలకు పోలీసుల కౌన్సిలింగ్




**సిద్ధవటం మన జనప్రగతి ఆగస్టు 10:-** కడపచెన్నై జాతీయ రహదారిపై వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న హిజ్రాలకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మండలంలోని కనుమలోపల్లె సమీపంలోని మందగిరి శనీశ్వర ఆలయం వద్ద జాతీయ రహదారిపై కొందరు హిజ్రాలు వాహనాలను నిలిపివేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సుబ్బరామచంద్ర మాట్లాడుతూ ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇకపై వాహనాలను రహదారిపై నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు, రామ్‌కుమార్ పాల్గొన్నారు.

# రూ.9 లక్షలకు నిత్య పూజేశ్వరుని తలనీలాల వేలం

## - 13 మంది పోటీ.. ఉత్కంఠగా సాగిన వేలంపాట

**సిద్ధవటం మన జనప్రగతి ఆగస్టు 11:-** లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజయ్యస్వామి ఆలయానికి సంబంధించిన ఏడాది తలనీలాల వేలంపాట మంగళవారం పోటాపోటీగా సాగింది. సిద్ధవటం మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత రంగనాథస్వామి ఆలయ ప్రాంగణంలో ఎండోమెంట్ అధికారులు వేలంపాట నిర్వహించారు. తలనీలాల వేలంపాటలో పాల్గొనేందుకు 13 మంది రూ.లక్ష చొప్పున డిపాజిట్ చెల్లించి పోటీలో పాల్గొన్నారు. చివరకు చాపాడు మండలం పల్లవోలు గ్రామానికి చెందిన జి.రామకృష్ణ రూ.9 లక్షలకు వేలంపాటను దక్కించుకున్నారు. ఆలయ ఈవో సురేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏడాది పాటు నిత్య పూజేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులు మొక్కుబడిగా సమర్పించే తలనీలాల వేలంపాటను అత్యధిక మొత్తానికి రామకృష్ణ దక్కించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్, పాలకవర్గ సభ్యుడు శివారెడ్డి, ఇన్‌స్పెక్టర్ జనార్ధన్, ఆలయ సిబ్బంది చంద్ర, ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, మాజీ సర్పంచ్ ఓబులయ్య, స్థానిక పోలీసులు, వంతాటిపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి గోడ పత్రిక ఆవిష్కరణ



**చెన్నూరు మన జనప్రగతి ఆగస్టు 11:-** చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల విద్యా శాఖాధికారి.1. జే. సునీత ,మండల విద్యా శాఖాధికారి.2.ఎన్.సునీత,ప్రధానోపాధ్యాయులు రత్నాదేవి, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు కె. వెంకటేశ్వర రెడ్డి, ఓ. అనిత లు జన విజ్ఞాన వేదిక చెకుముకి గోడపత్రికను ఆవిష్కరించారు,జన విజ్ఞాన వేదిక సైన్స్ సంబరాలలో భాగంగా 8,9,10 తరగతుల విద్యార్థులకు, ఆగష్టు, సెప్టెంబర్ మాసాలలో పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో చెకుముకి పరీక్షలు నిర్వహించ పడతాయని సభ్యులు తెలియజేశారు.


మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
12- 08 - 2026

# 9 ఎర్రచందనం దుంగలు స్వాధీనం..4 వ్యక్తులు అరెస్ట్




**చిట్వేలి మన జనప్రగతి ఆగస్టు 11:-**అన్నమయ్య జిల్లా అటవీశాఖ అధికారి నుండి అందిన సమాచారం మేరకు చిట్వేలి అటవీ శాఖ రేంజ్ అధికారి పి. ధీరజ్ ఆదేశాల మేరకు చిట్వేలి అటవీశాఖ రేంజ్ లోని వెంకటరాజు పల్లి బీట్ నల్ల కొండ ప్రాంతంలో ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో 4 మంది నిందితులను అదుపులోకి తీసుకొని, 9 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న 9 ఎర్రచందనం దుంగల మొత్తం బరువు 169 కిలోలు కాగా, వాటి అంచనా విలువ 51,766 రూపాయలు ఉంటుందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ధీరజ్ తెలిపారు.ఈ ఆపరేషన్‌లో ఆర్.వి.పల్లి సెక్షన్ ఎఫ్ఎస్ఓ పి.శ్రీనివాసులు,వెంకటరాజు పల్లి ఎఫ్‌బిఓ పి. చెంగమ్మ, ఎఫ్‌బిఓ కె. సుధాకర్, ఎఫ్‌బిఓ ఎస్.కరి ముల్లా, డ్రైవర్ యశ్వంత్, బేస్ క్యాంప్ వాచర్లు పాల్గొన్నారు. అదుపులోకి తీసుకున్న నిందితులను కోర్టులో హాజరు పరిచారు.

# ఆరోగ్య కేంద్రం ప్రయోగశాల తనిఖీ..



**లింగాల మన జనప్రగతి ఆగస్టు 11:-** లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ల్యాబొరేటరీ ని మంగళవారం నాడు పులివెందుల సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్ నిర్వహణ, పరీక్షల వివరాలు మరియు సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ల్యాబొరేటరీకి వచ్చే రోగులకు నాణ్యమైన మరియు ఖచ్చితమైన వైద్య పరీక్షల సేవలను అందించాలన్నారు. ప్రతిరోజు నిర్వహించే పరీక్షల వివరాలను రికార్డులలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, రక్త పరీక్షలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలను త్వరితగతిన పూర్తి చేసి నివేదికలు అందించాలన్నారు. ల్యాబ్‌లో పరిశుభ్రతను పాటించడంతో పాటు, పరీక్షలకు అవసరమైన పరికరాలు, కెమికల్స్ సిద్ధంగా ఉంచుకోవాలి అని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ పాల్గొన్నారు.

# చెన్నూరు కొత్త రోడ్డులో వర్షపు నీరు నిలవకుండా తారకంకరతో ఏర్పాటు



**చెన్నూరు మన జనప్రగతి ఆగస్టు 11:-**కడప కర్నూల్ జాతీయ రహదారిలోని చెన్నూరు కొత్త రోడ్ వద్ద ఇటీవల చిన్నపాటి వర్షానికి రోడ్డు పొడవునా నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారంటూ మన జన ప్రగతిలో ఆదివారం రోడ్డుపై నిలిచిన వర్షం నీరు. ప్రయాణికుల ఇబ్బందులు వార్త రావడంతో స్పందించిన గ్రామపంచాయతీ హైవే రోడ్డు సిబ్బంది మంగళవారం తాత్కాలికంగా తారు కంకర వేసి రోడ్డు పొడవునా చదును చేశారు, కొత్తగా నిర్మించిన బస్ షెల్టర్ల వద్ద నీరు నిలవకుండా కంకర తో సదునుచేశారు, ప్రయాణికులకు వాహనదారులకు కొంతమేర పోరాట లభించింది,

# సీజనల్ వ్యాధులపై పలు గ్రామ ప్రజలకు అవగాహన

**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 11:-**మండల పరిధిలో కొలగనహళ్లి, దేవగిరి,గుంటూరు క్యాంప్ గ్రామాల ప్రజలకు మలేరియా, డెంగ్యూ,ఫ్లూ,కరోనా,డయేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ఇంటి చుట్టూ మరియు వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని,అవసరమైతే మాస్కులు ధరించాలని సూచించారు,ముఖ్యంగా"దోమలు పుట్టకూడదు..కుట్టకూడదు" అనే నినాదంతో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని,డ్రమ్ములకు మూతలు పెట్టాలని,పాత టైర్లు, కొబ్బరి చిప్పలు,నీటి బాటిళ్లను తొలగించాలని తెలిపారు, రాత్రివేళ దోమతెరలు తప్పక వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన్, వెంకటరమణ,రమాదేవి,ఆశా కార్యకర్తలు గిరిజ,లక్ష్మీదేవి, ప్రజలు పాల్గొన్నారు.

# పశువులకు తైలేరియాసిస్ టీకాల వేయించండి

**● పశు వైద్యాధికారి టి భాస్కర్**



**వీరబల్లి మన జనప్రగతి ఆగస్టు 11:-** మండలంలోని వాడి రైతులు తమ పశు వులకు తైలేరియాసిస్ టీకాల వేయించాలని మండల పశు వైద్యాధికారి టీ భాస్కర్ అన్నారు. మంగళవారం ఆయన మట్లి పంచాయతీలోని బోడిమల్ రెడ్డి గారి పల్లెలో పాడి పశువులకు ఉచిత తైలేరియాసిస్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 60 పాడి పశు వులకు, ముఖ్యంగా సంకరజాతి పశువులకు తైలేరియాసిస్ వ్యాధి నివారణ కోసం టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబల్లి మండలానికి మొత్తం 600 డోసుల తైలేరియాసిస్ వ్యాక్సిన్ కేటాయించామని తెలిపారు. ఆగస్టు 10 నుంచి 20 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక టీకాల కార్యక్రమంలో భాగంగా మట్లి గ్రామంలో మొదటి విడతగా టీకాలు వేసినట్లు పేర్కొన్నారు.తైలేరియాసిస్ వ్యాధి ప్రధానంగా పిడుదుల ద్వారా వ్యాప్తి చెందుతుందని, ఈ వ్యాధి సోకిన పశువుల్లో అధిక జ్వరం, రక్తహీనత, నీరసం, పాల ఉత్పత్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి పాడి పశువులకు తప్పనిసరిగా తైలేరియాసిస్ టీకాలు వేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మట్లి వెటర్నరీ అసిస్టెంట్ చెల్లు గణేష్, ఎల్ ఎస్ ఏ ప్రియాంక, ఏ హెచ్ ఏ లు సి. ఆంజనేయులు, ఎం. నాగేంద్ర, ఎ. మౌనికతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

**- సింహాద్రిపురం విచ్చేసిన ప్రపంచ సైకిల్ యాత్రికుడు కె.ముత్తు సెల్వన్**




**సింహాద్రిపురం మన జనప్రగతి ఆగస్టు 11:** పర్యావరణ సంరక్షణపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ప్రపంచ సైకిల్ యాత్ర చేపట్టిన కె.ముత్తు సెల్వన్ మంగళవారం సింహాద్రిపురం మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పి.శ్రీనివాసరెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.యాత్ర విశేషాలను ముత్తు సెల్వన్ పంచుకుంటూ నేను ఈ యాత్రను ఏ రకమైన పబ్లిసిటీ కోసం చేయడం లేదని పర్యావరణం పచ్చదనంతో నిండి, భవిష్యత్తు తరాలకు బాగుండాలనే ఏకైక లక్ష్యంతో ప్రపంచదేశాలు తిరుగుతున్నాను అని తెలిపారు.ఇప్పటికే ఈ యాత్రలో భాగంగా మూడు దేశాలలో పర్యటించినట్లు, ప్రస్తుతం భారతదేశంలో వివిధ ప్రాంతాలను సందర్శిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆయన ప్రతి మండలానికి వెళ్లినప్పుడు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం విశేషం.సుమారు 120 కేజీల బరువున్న తన సొంత సైకిల్‌పై ప్రయాణిస్తూ, పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న ఆయన పట్టుదలను ఎంపీడీవో మరియు సిబ్బంది అభినందించారు.ఆయన చేపట్టిన ఆశయానికి మద్దతుగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బందితో కలిసి తమకు తోచినంత ఆర్థిక విరాళాన్ని అందజేశారు.అలాగే ఆయన యాత్ర మరియు పర్యావరణ రక్షణకు చేస్తున్న కృషిని గుర్తించి ఎంపీడీవో కార్యాలయం తరఫున ఒక ప్రశంసా పత్రాన్ని (సర్టిఫికెట్) అందజేయడం జరిగింది.

# క్షేత్రస్థాయి ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేలా రైతులకు శాస్త్రవేత్తల అవగాహన



**చెన్నూరు మన జనప్రగతి ఆగస్టు 11:-**ఎల్నినో ప్రభావంతో ఏర్పడు తున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు శాస్త్రీయ సలహాలు అందించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం, ఏరువాక కేంద్రం ఊటుకూరు (కడప) ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖ చెన్నూరు సంయుక్త సహకారంతో మంగళ వారం చెన్నూరు మండలంలోని బలసింగనపల్లి గ్రామలో రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. ఎల్ నినో కారణంగా వర్ష బాగా పరిస్థితులు ఏర్పడినందువలన వరిపొలాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శిల్పకళ సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి కృష్ణ విజ్ఞాన కేంద్రం,డాక్టర్ కృష్ణప్రియ సమన్వయకర్త ఏరువాక కేంద్రం, డా. కే. సాయి మహేశ్వరీ, శాస్త్రవేత్త సేద్యవిభాగం, డాక్టర్ ఎస్ మానస శాస్త్రవేత్త ఉద్యాన విభాగం సందర్శించడం జరిగింది.వర్షాలు లేకపోవడం వల్ల వరి పొలాల్లో ఉప్పుదనం / లవణీయత తీవ్రంగా ప్రభావం చూపింది. ఆకులు ఎండిపోయే లక్షణాలు కనిపించాయి.నష్టాన్ని తగ్గించేందుకు జింక్ సల్ఫేట్ లీటరు నీటికి 2 గ్రా చొప్పున ఫోలియర్ స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. పంట నిర్వహణ, నీటి సంరక్షణ, పురుగు, తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను కాపాడుకోవాలని కోరారు. రైతుసేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన సదస్సు



**లింగాల మన జనప్రగతి ఆగస్టు 11:-**ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతం లోటు మరియు నీటి కొరతను ఎదుర్కొనేందుకు రైతుల్లో అవగాహన కల్పించడంలో భాగంగా లింగాల మండల పరిధిలోని మురారిచింతల గ్రామంలో మంగళవారం ఉద్యానవన శాఖ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. ఎల్‌నినో పరిస్థితుల్లో ముఖ్యంగా అరటి పంటపై అధిక ఉష్ణోగ్రతలు, నీటి కొరత ప్రభావాన్ని తగ్గించేందుకు డ్రిప్ సేద్యాన్ని సమర్థవంతంగా వినియోగించాలని, అవసరానికి అనుగుణంగా నీటిని అందించాలని రైతులకు సూచించారు. నేలలో తేమను ఎక్కువ కాలం నిలుపుకోవడానికి మల్చింగ్, సేంద్రియ పదార్థాల వినియోగం మరియు నేల తేమ పరిరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతల నుంచి అరటి గెలలను రక్షించేందుకు సరైన సమయంలో గెలలకు కవరింగ్ చేయాలని, తోటలను క్రమం తప్పకుండా పరిశీలించి పురుగులు, తెగుళ్ల నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ, సిఫార్సు చేసిన మోతాదులో ఎరువులు మరియు సూక్ష్మపోషకాలను అందించాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసుకొని నీటి సంరక్షణ, నేల తేమ పరిరక్షణ మరియు సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. కేవీకే వనిపెంటకు చెందిన శాస్త్రవేత్తలు డా.ఎన్.శ్రీవిద్యారాణి (ఎక్స్‌టెన్షన్), డా.ఎస్.ఫెరోజ్ (హార్టికల్చర్), డా.ఎన్.మౌనిక (హార్టికల్చర్), పులివెందుల ఉద్యానవన అధికారి దీప, గ్రామ ఉద్యానవన అధికారులు శ్రీతేజ, హరిత, రైతులు పాల్గొన్నారు

# చేనేత అధికారులు నేతన్న సేవ పథకంలో అక్రమ వసూలు చేశారు

**కాకినాడ మన జనప్రగతి ఆగస్టు 11:-**చేనేత కళాకారుల సంక్షేమ కోసం ప్రభుత్వం అందించిన నేతన్న సేవ పథకంలో రెండు రకాలుగా కాకినాడకు చెందిన చేనేత శాఖ అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని చేనేత కులాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ పంపన రామకృష్ణ ఆరోపించారు. ఈ పథకం ద్వారా 25 వేల రూపాయల ఆర్థిక సాయం పొందడానికి అన్ని విధాల అర్హులైన తమ చేనేత కళాకారుల నుంచి ఐదు నుంచి పదివేల రూపాయలు లంచంగా తీసుకున్నారని రామకృష్ణ ఆరోపించారు. మంగళవారం చేనేత శాఖ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్‘కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ తుని, తొండంగి, కోటనందూరు మండలాలలోని వివిధ గ్రామాలలో ఉన్న చేనేత కళాకారులతో వినతి పత్రం అందించేందుకు కలెక్టర్ కార్యాలయంకు వచ్చారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల సాక్ష్యం కోసం నేతన్నల సేవలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు పొందుతున్న కళాకారుల నుంచి కాకినాడ చెందిన చేనేత శాఖ ఏడి తరఫున గణేష్ అనే వ్యక్తి ఒక్కొక్కరి నుంచి సుమారుగా 5వేల నుంచి పదివేల రూపాయలు చొప్పున వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల సమగ్ర విచారణ జరిపి చేనేత అధికారులపై చర్యలు తీసుకోవాలని రామకృష్ణ కలెక్టర్‘ను కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెంట అందే వీరబాబు, జక్క వరహాల బాబు, పడగడుగుల రమణ, సూరిశెట్టి తాతారావు, బాబ్జి తదితరులు పాల్గొన్నారు

# శబ్దకాలుష్య కారక సైలెన్సర్లు ధ్వంసం


**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: కాకినాడ ఎస్పీ బిందు మాధవ్**



**కాకినాడ మన జనప్రగతి ఆగస్టు 11:-**శబ్ద తీవ్రతను అధిక స్థాయిలో కలుగజేస్తూ న్యూసెన్స్ చేస్తూ మార్పు చేసిన సైలెన్సర్లను అమర్చిన వాహనాలపై అపరాధ రుసుం విధించి సైలెన్సర్లు ధ్వంసం చేశామని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ పేర్కొన్నారు.మంగళవారం కాకినాడ భానుగుడి దగ్గరలో ఉన్న ట్రాఫిక్ టు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లో కలిగి ఉన్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 60 డిసిమల్ దాటి శబ్దం రావడం వలన ఆ శబ్ద కాలుష్యాన్ని కలుగచేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిని ఉపేక్షించేది లేదన్నారు. మరియు ఆ శబ్ద కాలుష్యానికి చెవుడు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వాహనదారులకు మరియు పాదదారులకు గుండెకు సంబందించిన రోగాలు రావడం,ఇతర అనారోగ్య సమస్యలు కలుగచేస్తూ ఇతర వాహనదారులు, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న వాహన దారులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి మాడిఫైడ్ సైలెన్సర్లు కలిగిఉన్న వాహనాలను గుర్తించి, సదరు వాహన దారులకు జరిమానాలు విధిస్తున్నట్లు ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. అలాగే మోటారు వాహన చట్టం ప్రకారము శబ్దకాలుష్యశీ కలిగించే సైలెన్సర్లు కలిగి ఉన్న వాహణదారులపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వాహనాలకు అమర్చిన సుమారు రూ.22,50,000/-లు విలువ చేసే 540 మాడిఫైడ్ సైలెన్సర్లను వాహనముల నుండి తొలగించి మాడిఫైడ్ సైలెన్సర్లను జప్తు చేసారు. 2025 సంవత్సరములో 169 కేసులకు గాను 2,20,500 రూపాయలు అపరాధ రుసుము మరియు 2026 సంవత్సరములో 841 కేసులకు గాను 12.61,605 రూపాయలు అపరాధ రుసుము, రెండు సంవత్సరములకు గాను మొత్తము 1010 కేసులకు గాను 14,82,105 రూపాయలు అపరాధ రుసుము విధించారు. అడిషనల్ ఎస్పీ ఎం కిషోర్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ట్రాఫిక్ టు సిఐ డి రామారావు, ట్రాఫిక్-1సీఐ ఎన్ రమేష్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# పది పాస్ కాకుండానే ‘డాక్టర్’నా..?

**● ఆర్ఎంపీ సర్టిఫికెట్‌తో అల్లోపతి వైద్యం చట్టబద్ధమేనా?**



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్, మన జన ప్రగతి ఆగస్టు 11:**గ్రామీణ ప్రాంతాల్లో చిన్న క్లినిక్‌లు నిర్వహిస్తూ వైద్యం చేసే కొందరిని సాధారణంగా ‘ఆర్ఎంపీ’లుగా పిలుస్తుంటారు. మరికొందరు క్లినిక్‌లు లేకుండానే గ్రామాల్లో తిరుగుతూ వైద్యం చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. అయితే కేవలం ‘ఆర్ఎంపీ’ పేరుతో లేదా ప్రైవేట్ సంస్థలు ఇచ్చే ఆర్ఎంపీ సర్టిఫికెట్‌తో అల్లోపతి వైద్యం చేయవచ్చా..? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల తెలంగాణలోని ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం బస్వాపురంలో ఆర్ఎంపీగా చెప్పుకునే వ్యక్తి 14 ఏళ్ల బాలికకు ఇంజక్షన్ ఇవ్వగా ఆమె మృతి చెందినట్లు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన కలకలం రేపింది. సాధారణ జలుబు, నలతతో బాలికను తీసుకెళ్లగా గుర్తుతెలియని ఇంజక్షన్ ఇవ్వడంతో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనతో అర్హత లేని వ్యక్తులు వైద్యం చేయడం, ముఖ్యంగా ఇంజక్షన్లు ఇవ్వడం వల్ల కలిగే ప్రమాదాలపై మరోసారి ఆందోళన వ్యక్తమవుతోంది. **ఆర్ఎంపీ సర్టిఫికెట్ ఉంటే సరిపోతుందా?** కేవలం ‘ఆర్ఎంపీ’ పేరును ఉపయోగించడం లేదా ప్రైవేట్ సంస్థ నుంచి ఆర్ఎంపీ సర్టిఫికెట్ పొందడం మాత్రమే ఆధునిక వైద్యం చేసే చట్టబద్ధ హక్కును కల్పించదు. అల్లోపతి వైద్యం చేయాలంటే గుర్తింపు పొందిన వైద్య విద్యార్హతతో పాటు చెల్లుబాటు అయ్యే వైద్య రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఎంబీబీఎస్ విద్యను పూర్తి చేసి, నిర్దేశిత ఇంటర్న్‌షిప్, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను పూర్తి చేసిన వారికే ఆధునిక వైద్య విధానంలో డాక్టర్‌గా ప్రాక్టీస్ చేసే అర్హత ఉంటుంది. **అర్హత లేకుండా ఇంజక్షన్లు ఇస్తే..?** గుర్తింపు పొందిన వైద్య అర్హత, చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ లేకుండా మందులు రాయడం, ఇంజక్షన్లు ఇవ్వడం, వ్యాధులకు చికిత్స చేయడం లేదా తాను డాక్టర్‌గా ప్రచారం చేసుకోవడం చట్టపరమైన సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా రోగి ఆరోగ్య పరిస్థితి, అలర్జీలు, మందు మోతాదు వంటి అంశాలపై అవగాహన లేకుండా ఇంజక్షన్లు ఇవ్వడం వల్ల తీవ్ర దుష్పరిణామాలు సంభవించే అవకాశం ఉంది. అధికారులు గుర్తించిన సందర్భాల్లో చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. **ప్రజలు అప్రమత్తంగా ఉండాలి** ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలోనూ వైద్యుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన చట్టపరమైన వ్యవస్థలు అమల్లో ఉన్నాయి. వైద్యం చేయించుకునే ముందు వైద్యుడి విద్యార్హత, చెల్లుబాటు అయ్యే మెడికల్ రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ నంబర్, క్లినిక్‌కు అవసరమైన అనుమతులు ఉన్నాయా అనే విషయాలను ప్రజలు పరిశీలించాలి. సందేహం ఉంటే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి లేదా గుర్తింపు పొందిన వైద్యుడిని సంప్రదించడం సురక్షితమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. **ఆర్ఎంపీ సర్టిఫికెట్..ఎంబీబీఎస్ డాక్టర్** ప్రైవేట్ సంస్థ ఇచ్చే ఆర్ఎంపీ సర్టిఫికెట్ లేదా స్వల్పకాలిక శిక్షణ ధ్రువపత్రం ఉన్నంత మాత్రాన అల్లోపతి డాక్టర్‌గా ప్రాక్టీస్ చేసే హక్కు లభించదని, ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న వైద్య రంగంలో గుర్తింపు పొందిన వైద్య విద్యార్హత, చెల్లుబాటు అయ్యే వైద్య రిజిస్ట్రేషన్‌నే ప్రధాన ప్రమాణాలుగా చూడాలని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు

# రైతుల భూసమస్యల పరిష్కారమే లక్ష్యం

**రీసర్వేతో రికార్డుల వివాదాలకు చెక్**

**పులివెందుల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి**

**పులివెందులలో విజయవంతంగా ముగిసిన 'రెవెన్యూ క్లినిక్'**

**సమస్యలను ఏ,బీ,సీ కేటగిరీలుగా విభజించిన అధికారులు**

**నిరుపేదలకు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూముల కేటాయింపునకు హామీ**





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 11:**పులివెందుల నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంగళవారం పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కనంపల్లె,ఎర్రిపల్లె గ్రామాలకు చెందిన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన రెవెన్యూ అధికారులు రైతుల సమస్యలను నిశితంగా పరిశీలించి,వాటి తీవ్రత ఆధారంగా ఏ,బీ,సీ కేటగిరీలుగా వర్గీకరించారు. రైతుల భూముల హద్దులు, రికార్డులు, హక్కులకు సంబంధించిన ఎలాంటి వివాదాలనైనా త్వరలో చేపట్టబోయే సమగ్ర రీసర్వే ప్రక్రియ ద్వారా శాశ్వతంగా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.భూమి లేని అర్హులైన నిరుపేదలను గుర్తించి,వారికి అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూములు కేటాయించేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ రెవెన్యూ క్లినిక్‌లో బీటెక్ రవి రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా రైతులను వేధిస్తున్న హద్దులు,రికార్డుల సమస్యలకు రీసర్వే ద్వారా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.అర్హులైన ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పులివెందుల ఆర్డీవో,తహశీల్దార్,ఇతర రెవెన్యూ అధికారులు,సర్వేయర్లు, వీఆర్వోలు వీఆర్ఏలు మరియు ఆయా గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాలవ చొరవతో గౌనూరు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు,గ్రామస్తుల కృతజ్ఞతలు**





**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు11:-** మండల పరిధిలో గౌనూరు గ్రామంలో గత నాలుగైదేళ్లుగా తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గౌనూరు గ్రామ ప్రజల సమస్యను,ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ప్రత్యేకంగా పరిష్కారానికి చొరవ చూపారు,ఈ సందర్భంగా డీఎంఎఫ్ గ్రాంట్ ద్వారా నాలుగు లక్షల వ్యయంతో కూడిన పగిరి నుంచి గౌనూరు గ్రామం వరకు కొత్తగా తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయడంతో పాటు కొత్త మోటార్‌ను ఏర్పాటు చేస్తున్నారు,తాగునీటి సరఫరా మెరుగుపడటంతో ప్రజలకు ఎన్నో ఏళ్లుగా ఎదురవుతున్న నీటి ఇబ్బందులు తొలగనున్నాయి,ప్రస్తుతం జరుగుతున్న పైపులైన్ పనులను ఎంపీపీ ముల్లంగి నాగమణి, ముల్లంగి నారాయణస్వామి దగ్గరుండి పరిశీలించి,పనుల పురోగతిని పర్యవేక్షించారు, అదేవిదంగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడిన తమ సమస్యను గుర్తించి,నిధులు మంజూరు చేయించి పైపులైన్, కొత్త మోటార్ ఏర్పాటు చేయించినందుకు గాను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు మండల నాయకులు ముల్లంగి నారాయణస్వామి,మరియు గౌనూరు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో గౌనురు గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

# తల్లి, బిడ్డల ఆరోగ్య రక్షణకు 102 తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు మరింత బలోపేతం

**- మంత్రి టి.జి. భరత్,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**





**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 11:**గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు 102 తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమలు, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 500 నూతన వాహనాలను ప్రారంభించగా, కర్నూలు జిల్లాకు 27 వాహనాలు కేటాయించినట్లు చెప్పారు.మంగళవారం కర్నూలు నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణలో 102 వాహనాలను మంత్రి, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులను ఆసుపత్రికి తరలించడం, ప్రసవానంతరం తల్లి, బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చడంలో 102 సేవలు కీలకమని మంత్రి పేర్కొన్నారు. నూతన వాహనాల్లో ఏసీతో పాటు అత్యవసర వైద్య సేవలకు ఉపయోగపడే ఆధునిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మౌలిక వసతులు, వైద్య పరికరాలు, భవనాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు సుమారు 21 భవనాలకు అభివృద్ధి, బలోపేత పనులు పూర్తయ్యాయని, వెంటిలేటర్లు, ఇతర వైద్య పరికరాల ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. పాత నగరంలోని గడియారం ఆసుపత్రిని ఆధునిక అవసరాలకు అనుగుణంగా పునరుద్ధరించి తిరిగి వినియోగంలోకి తీసుకురావడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. **తల్లి,శిశు ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు** కర్నూలు జిల్లాలో 102 తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను బలోపేతం చేయడం ద్వారా హైరిస్క్ గర్భిణులు, ప్రసవానంతర తల్లులు, నవజాత శిశువులకు సురక్షిత రవాణా అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి తెలిపారు. అర్హులైన ప్రతి గర్భిణి, ప్రసవానంతర మహిళ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాకు ఇప్పటికే 27 వాహనాలు అందుబాటులోకి వచ్చాయని, మరో 17 వాహనాలు త్వరలో రానున్నాయని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్, జిల్లా జనసేన అధ్యక్షులు సురేష్, జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులు



**తొండూరు మన జనప్రగతి ఆగస్టు 11:**-మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జ్ఞాన జ్యోతి 120 డేస్ శిక్షణ లో భాగంగా రెండవ మరియు మూడవ సంవత్సరాల శిక్షణ కార్యక్రమం అంగన్వాడి కార్యకర్తలకు ఫస్ట్ ఫేస్ 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు సెకండ్ ఫేసు 22వ తారీకు నుండి 24 మరియు 25వ తేదీలలో ఈ జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఎంఈఓ శివప్రసాద్ ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో ఎన్ ఈ పి 2020 ప్రకారం 5 డొమెన్స్ గురించి అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రెండవ మరియు మూడవ సంవత్సరంలో నవచేతన , ఆధార్ శీల , టి ఎల్ ఎం మరియు ఆర్ ఎల్ ఎం , మదర్ ఐడి కార్డ్స్ , అసెస్మెంట్ వాటిపై అంగన్వాడి కార్యకర్తలకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎం ఈ ఓ శివ ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి అమర్నాథ్ రెడ్డి సూర్యనారాయణ రెడ్డి శ్రీనివాసులు వసంతకుమారి సిడిపిఓ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

# జనావాసాల మధ్య సబ్‌స్టేషన్ వద్దు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?

**- సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి: కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్**





**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 11:**-శ్రీనివాసనగర్‌లో జనావాసాల మధ్య నిర్మిస్తున్న నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను వెంటనే నిలిపివేసి, సురక్షితమైన ప్రత్యామ్నాయ స్థలంలో ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన శ్రీనివాసనగర్‌లో సబ్‌స్టేషన్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభ్యంతరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ.. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లడం సరికాదన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భద్రత, అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అధికార బలంతో ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.శ్రీనివాసనగర్‌లో కొన్ని ప్రాంతాల్లో రహదారులు కేవలం 10 నుంచి 15 అడుగుల వెడల్పు మాత్రమే ఉన్నాయని, ఇలాంటి జనసాంద్రత ఉన్న ప్రాంతంలో హైటెన్షన్ విద్యుత్ లైన్లు, భారీ విద్యుత్ పరికరాలు ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో ప్రమాదాలకు అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ ఇంజిన్లు, అంబులెన్సులు కూడా సులభంగా చేరుకోలేని పరిస్థితి ఉందన్నారు. 2016లో జరిగిన స్టార్ టింబర్ డిపో అగ్ని ప్రమాదాన్ని ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాషా గుర్తుచేశారు. అప్పట్లో వివిధ ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజిన్లు తరలించాల్సి వచ్చిందని, మంటలను అదుపులోకి తీసుకురావడానికి సుమారు రెండు రోజులు పట్టిందని తెలిపారు. అలాంటి ప్రమాదం జనావాసాల మధ్య ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సంభవిస్తే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు. ఈ స్థలాన్ని గతంలో అమృత మహి ట్రస్ట్, బీసీ హాస్టల్, కూరగాయల మార్కెట్ తదితర అవసరాలకు వినియోగించేందుకు ప్రతిపాదనలు వచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి అమృత మహి ట్రస్ట్‌కు సంబంధించిన ప్రతిపాదనను నిలిపివేశారని తెలిపారు. ప్రస్తుతం అదే ప్రాంతంలో ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం సమంజసం కాదన్నారు. "కాంగ్రెస్ పార్టీ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి వ్యతిరేకం కాదు. జనసాంద్రత తక్కువగా ఉన్న ప్రాంతంలో, అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మించాలి. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా జనావాసాల మధ్య సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని మాత్రం అంగీకరించం" అని ఇర్ఫాన్ బాషా స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే నిర్మాణ ప్రాంతానికి వచ్చి స్థానిక ప్రజలతో సమావేశమై వారి అభ్యంతరాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సబ్‌స్టేషన్ వల్ల ఎలాంటి ప్రమాదం లేదని అధికారులు భావిస్తే, ప్రజల సమక్షంలో సాంకేతిక వివరాలతో స్పష్టత ఇవ్వాలని కోరారు.

# తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలకు ప్రోత్సాహం: ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి**




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 11:**-గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం అందిస్తున్న తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సూచించారు. ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలన్నారు. తల్లి, బిడ్డల సురక్షిత రవాణాకు తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. గీత మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవం అనంతరం తల్లి, బిడ్డను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ముఖ్యంగా పేద, గ్రామీణ ప్రాంతాల గర్భిణులు, బాలింతలకు ఈ సేవలు ఎంతో ప్రయోజ నకరమన్నారు.తల్లి, నవజాత శిశువుల ఆరోగ్య భద్రతకు ప్రసవానంతర సంరక్షణ అత్యంత ముఖ్యమ ని, ఇంటికి చేరిన తర్వాత కూడా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల సూచనల మేరకు తల్లిబిడ్డ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించుకోవాలని సూచించారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఆనంద్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించడం,తల్లులుశిశువుల ఆరోగ్యాన్ని కాపాడ టం, ప్రసవ సమయంలో మరియు అనంతరం ఎదురయ్యే రవాణా ఇబ్బందులను తగ్గించడం తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ ప్రధాన లక్ష్యాలని తెలిపారు. తల్లి ఆరోగ్యం బిడ్డ ఆరోగ్యం కుటుంబ సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, డా. గోపాల్, డా. సాగర కుమారి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్ లిల్లీ ఫ్లోరెన్స్‌తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయ్‌కుమార్



**కాకినాడ మన జనప్రగతి ఆగస్టు 11:**-కాకినాడ జిల్లా కలెక్టరేట్ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం కాకినాడ జిల్లా రెవెన్యూ అసోసియేషన్ భవనంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఎం విజయ్‌కుమార్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన విజయ్‌కుమార్‌ను ఆయన ఛాంబర్‌లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సవరపు చినపాపారావు, జిల్లా కార్యదర్శి ఖండవల్లి చంద్రశేఖర్, కాకినాడ సిటీ అధ్యక్షుడు ముక్కే రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# 37వ డివిజన్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**కడప మన జనప్రగతి ఆగస్టు 11:**-కడప నగరంలోని 37వ డివిజన్లో ఉన్న సాయి పేటలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ డివిజన్ ఇంచార్జ్ రాజు వెంకట సుబ్బారెడ్డి సగవాసి చిరంజీవి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలుపుతూ ప్రచారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప శాసనసభ్యులు మాధవరెడ్డి పాల్గొని తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ప్రజలకు చేసిన హామీలను ఒక్కోటినిర్వేస్తున్నారని ఆమె తెలిపారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజల నుండి తీసుకొని వాటి పరిష్కారం కొరకు వెంటనే అధికారులు ఆదేశించారు. అన్ని సమస్యలను త్వరలోనే తీరుస్తామని ప్రజల యొక్క మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ బాధ్యతల్ని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ,సుగవాసి యువరాజ్,సుగవాసి పృథ్వి,కోల రామ,సుబ్బయ్య,పోసా సునీల్,మందల జీవన్, లోపల మనోజ్ కుమార్ రెడ్డి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భాస్కర్‌రెడ్డి సతీమణి లక్ష్మీదేవిని పరామర్శించిన రెడ్యం

**చెన్నూరు మన జనప్రగతి ఆగస్టు 11:**-చెన్నూరు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జి.ఎన్. భాస్కర్‌రెడ్డి సతీమణి జి.ఎన్. లక్ష్మీదేవిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి మంగళవారం పరామర్శించారు. ప్రమాదవశాత్తు స్వగృహంలో కిందపడటంతో ఆమెకు తూటి వెన్నెముకకు గాయమైంది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను కడప నగరంలోని శ్యామల ఆసుపత్రిలో చేర్పించారు.ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ వైద్యుడు డా. ఎం. అనిల్‌కుమార్‌రెడ్డి విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. అనంతరం ఆసుపత్రికి వెళ్లిన రెడ్యం వెంకటసుబ్బారెడ్డి లక్ష్మీదేవి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సర్వం కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం.

**- ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు రూ. 20 వేలు అందజేత**



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 11:-** ఇటీవల స్థానిక ఇమామ్ నగర్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం ఆ కుటుంబానికి రూ. 20 వేలు నగదును అందించారు. గత రెండు రోజుల క్రితం చక్రపాణిరెడ్డి ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి వస్తువులు, వంట సామాగ్రి, నిత్యావసర సరుకులు అన్ని కాలి బూడిదైంది. దీంతో ఆ కుటుంబానికి తినడానికి తిండి కూడా లేని పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఆ కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యాన్ని కల్పించారు. అలాగే ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. వైసిపి నేతలు కసిరెడ్డి ఆది, పుల్లయ్యతోట నాగేష్, బ్రహ్మానంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతకు బాధ్యత ఎవరిది?

# విద్యాసంస్థలను బెదిరిస్తే ఊరుకోం

**స్వార్థ రాజకీయాల కోసం విద్యార్థులను రోడ్డుపైకి లాగినందుకు ఎంపీ అవినాష్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**వైసీపీ ఒత్తిళ్లకు తలొగ్గితే చట్టపరమైన చర్యలు తప్పవు**

**టీడీపీ పులివెందుల ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి**





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 11:-** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రాజకీయ నిరసన కార్యక్రమాలకు ఇంటర్ కాలేజీల విద్యార్థులను బలవంతంగా తరలించడంపై టీడీపీ పులివెందుల నియోజకవర్గ ఇంఛార్జ్,మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాసంస్థల యాజమాన్యాలను భయపెట్టి,బెదిరించి ఇంటర్ విద్యార్థులను ర్యాలీలకు తీసుకెళ్లడం దారుణమని ఆయన మండిపడ్డారు.మంగళవారం పులివెందులలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీటెక్ రవి మాట్లాడుతూ ర్యాలీ సమయంలో గేట్లు తోసుకోవడం,రచ్చ జరగడం, లాఠీచార్జ్ వరకు వెళ్లడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.పిల్లలకు ఏమైనా ప్రమాదం జరిగితే పాఠశాల యాజమాన్యాలు బాధ్యత వహిస్తాయా లేక ర్యాలీకి నాయకత్వం వహించిన ఎంపీ అవినాష్ రెడ్డి బాధ్యత వహిస్తారా అని నిలదీశారు.క్యాబినెట్ మంత్రి నారాయణ కి చెందిన నారాయణ కాలేజీ ప్రిన్సిపాల్,వార్డెన్లను సహా అనేక విద్యాసంస్థలను రేపు మళ్లీ మా ప్రభుత్వమే వస్తుంది,ఇక్కడ కాలేజీ ఎలా నడుపుతారో చూస్తాం అని బెదిరించి విద్యార్థులకు పార్టీ కండవాలు కప్పి ర్యాలీలకు తీసుకెళ్లారని ఆరోపించారు.ఎంపీ అవినాష్ రెడ్డి పిల్లలేమో హైదరాబాద్‌లో చదువుకుంటుంటే, పులివెందుల విద్యార్థులను మాత్రం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రోడ్ల మీదకు లాగుతున్నారని విమర్శించారు.దీనికిగాను అవినాష్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.పులివెందులలోని సాయి చైతన్య,నలంద,తపస్య విద్యాసంస్థల కరస్పాండెంట్లతో బీటెక్ రవి నేరుగా మాట్లాడారు. విద్యార్థులను రాజకీయ ఆందోళనల్లోకి నెట్టడం సరికాదని,విద్యాసంస్థల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇతర పార్టీల ఒత్తిళ్ల వల్లే విద్యార్థులను పంపామని యాజమాన్యాలు చెబుతున్నాయని బెదిరింపులకు పాల్పడిన వారిపై వెంటనే స్థానిక డీఎస్పీకి ఫిర్యాదు చేయాలన్నారు.విద్యాసంస్థలు చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తంగా, విద్యార్థులను కాకుండా కేవలం బోధనా,బోధనేతర సిబ్బందితో (స్టాఫ్) కూటమి ప్రభుత్వం ప్రకటించిన 'డీఎస్సీ'కి మద్దతుగా పులివెందులలో అర్ధగంట పాటు ర్యాలీ నిర్వహించాలని బీటెక్ రవి తెలియజేశారు.గతంలో వైఎస్సార్సీపీ ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా బెదిరింపులకే పాల్పడిందని ఎనమల రామకృష్ణుడు ప్రోగ్రామ్ లేదా వివేకానంద రెడ్డి గారి వర్ధంతి/జయంతి కార్యక్రమాలకు కళ్యాణ మంటపాలు బుక్ చేసుకున్నా యజమానులను భయపెట్టిన చరిత్ర వారిదని ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో విద్యార్థులను మరియు చిన్నపిల్లలను రాజకీయాల్లోకి లాగితే చూస్తూ ఊరుకోమని బీటెక్ రవి తీవ్రంగా హెచ్చరించారు.

## స్వర్ణాంధ్ర @2047 లక్ష్య సాధనకు ప్రణాళికలు రూపొందించాలి

**• కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి**



**తిరుపతి మన జనప్రగతి ఆగస్టు 11:-** స్వర్ణాంధ్ర @2047 లక్ష్యాల సాధనలో భాగంగా తిరుపతి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ప్రణాళికకు అధికారులు అందరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. తిరుపతి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించే అంశాలపై కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శారదాదేవి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సి.వి.ఏ.పి.బృందం పాల్గొన్నారు. పెహలా ఇండియా ఫౌండేషన్ కోఆర్డినేటర్లు సౌరబ్, శిరీష మరియు వారి బృందం అధికారులకు శిక్షణ అందించారు. తిరుపతి నియోజకవర్గంలోని సేవారంగం, పర్యాటకం ఉద్యానవనం, పరిశ్రమలు,వ్యవసాయం, పశుసంపద, తదితర రంగాల అభివృద్ధి సామర్థ్యాలను గుర్తించి, వాటి ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. నాణ్యమైన డేటా ఆధారంగా నియోజకవర్గ అభివృద్ధి ప్రాధాన్యతలను నిర్ణయించి, ఉపాధి అవకాశాల పెంపు, ఆర్థికాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, వ్యవసాయ అభివృద్ధి, సేవారంగ విస్తరణ మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలకు కీలకంగా పనిచేయాలని తెలిపారు. శిక్షణలో జి.డి.డి.పి., జి.ఎం.డి.పి., డేటా సేకరణ, డేటా విశ్లేషణ, రంగాల వారీ అభివృద్ధి అవకాశాల గుర్తింపు, స్థానిక వనరుల వినియోగం, శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, స్టాటిస్టికల్ ఆఫీసర్ వేంకటరామిరెడ్డి, సి.వి.ఏ.పి. బృందం మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు 24 మంది ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఎంపిక



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 11:-**అమరావతి ఛాంపియన్ షిప్2026 జిల్లా స్థాయి యోగా పోటీలలో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ కి నుండి 24 మంది విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు . జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, వైఎస్సార్ కడప జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్ షిప్ జిల్లా స్థాయి పోటీలు ఈనెల 10, 11 తేదీ లలో కడప స్పోర్ట్స్ స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో 24 మంది ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పాల్గొని సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇంతకుముందు పులివెందుల నియోజకవర్గ స్థాయి అమరావతి యోగా ఛాంపియన్‌షిప్‌లో ఐఐఐటి ఆర్కే వ్యాలీ తరఫున 39 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 24 మంది ప్రథమ స్థానాలు సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు.జిల్లా స్థాయి లోనూ తమ ప్రతిభను కొనసాగించిన ఈ 24 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక కావడం ఐఐటి ఆర్కే వ్యాలీకి గర్వకారణంగా నిలిచిందని డైరెక్టర్ ఆచార్య గడ్డం విజయ ప్రకాష్ పేర్కొన్నారు.విద్యార్థుల క్రమశిక్షణ, నిరంతర సాధన, యోగా పట్ల అంకితభావం ఈ విజయానికి ప్రధాన కారణమని ఆయన వెల్లడించారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఏవో రవి కుమార్, డీన్ రమేష్. ఎఫ్ ఓ రమేష్, విద్యార్థుల సంక్షేమ అధికారి వెంకటేష్, యోగ ట్రైనర్ శ్రీ అశోక్, శ్రీదేవి, భారతి లు అభినందించారు.

## వైఎస్సార్‌సీపీ ర్యాలీ జోరు చూసి ఓర్వలేకే బీటెక్ రవి విషప్రచారం..!

**విద్యార్థులు, కళాశాలలపై బెదిరింపులు నీచ రాజకీయాలకు పరాకాష్ట**

**శాంతియుత ర్యాలీపై లాఠీఛార్జ్ చేయించడం దారుణం..ఇదేనా ప్రజాస్వామ్యం..?**

**ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలి: వైఎస్ఆర్సిపి**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 11:-**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీకి పోలీసులు ఆంక్షలు విధించి, చివరకు లాఠీఛార్జ్ చేసినా ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. ఈ విజయాన్ని చూసి ఓర్వలేకే బీటెక్ రవి తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ర్యాలీలో సుమారు 8 వేల మందికి పైగా పాల్గొన్నారని, విద్యార్థులు కేవలం 100 మంది మాత్రమే శాంతియుతంగా సంఘీభావం తెలిపారని స్పష్టం చేశారు.విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలను బెదిరిస్తూ కేసులు పెట్టాలని, లేకపోతే కళాశాలలు మూయిస్తామని చెప్పడం బీటెక్ రవి నీచ రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందని, ఏ కళాశాల యాజమాన్యాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు బెదిరించలేదని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల కాక పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించి సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజలు భారీగా తరలిరావడంతో తొక్కిసలాట జరిగే అవకాశం ఉందని ఎంపీ కార్యాలయం నుంచి ఆర్డీవోకు పలుమార్లు సమాచారం ఇచ్చామని తెలిపారు. ఆర్డీవో బయటకు వచ్చి వినతిపత్రం స్వీకరిస్తే సమస్య ఉండదని కోరినా, ప్రభుత్వం లాఠీఛార్జ్ చేయించడం దారుణమన్నారు. ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ మాఫియా, పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, బీటెక్ రవి అసమర్థత వల్లే పులివెందుల ప్రశాంతత దెబ్బతింటోందని విమర్శించారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మండల కన్వీనర్లు సాంబశివ రెడ్డి, మల్లెల రవీంద్ర రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ హాఫీజ్, సర్వోత్తమ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, లోమడ హృషి, కో-ఆప్షన్ చంద్రమౌళి, రాజశేఖర్ రెడ్డి, పద్మనాభం రెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పాలన గుండ్లపల్లెలో 'ఇంటింటికీ తెలుగుదేశం'



**వేముల, మన జనప్రగతి ఆగస్టు 11:-** ప్రజల వద్దకే పరిపాలన, ప్రజలే దేవుళ్లు అనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా పాలన కొనసాగిస్తున్నారని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బి.టెక్ రవి) అన్నారు.వేముల మండలం గుండ్లపల్లె గ్రామంలో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డితో కలిసి ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకున్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకోవడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటమే 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, పేర్ల శేషారెడ్డి, మబ్బుచింతలపల్లి శ్రీనాథ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగల సమస్యల పరిష్కారానికి 17న కడపలో మహాధర్నా

**వేంపల్లె మండల మాదిగల జేఏసీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల**

**మాదిగల హక్కులు, విద్య, ఉపాధి, ఉద్యోగాలు, సంక్షేమంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి**



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 11:** మాదిగల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న కడప కలెక్టర్ కార్యాలయం వద్ద మాదిగల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని వేంపల్లె మండల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం వేంపల్లెలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగల జేఏసీ నాయకులు కమ్మటి నాగేంద్ర, పాలెం భరత్,ఇల్లూరు పుల్లయ్య,ఆధ్వర్యంలో మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..మాదిగలకు దక్కాల్సిన విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందకపోవడంతో అనేక కుటుంబాలు నేటికీ పేదరికంలోనే జీవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు.గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా మాదిగల అభివృద్ధిపై తగిన శ్రద్ధ చూపడం లేదని, ఎన్నికల సమయంలో మాదిగలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆరోపించారు. దళితులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీలు ఇచ్చినా సబ్సిడీలు సకాలంలో అందక పలువురు అప్పులపాలై ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మాదిగల అభివృద్ధి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని పేర్కొంటూ ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా 17న కడప కలెక్టర్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేంపల్లె మండలంలోని మాదిగ విద్యార్థులు, యువకులు, మాదిగ అనుబంధ సంఘాల నాయకులు, ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అన్ని నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో కె.సాయి,సి.పణీంద్ర,వి.అంజనేయులు,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కేసుల ఏడు వాహనాలకు బహిరంగ వేలం





బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 11:-ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బొమ్మనహాల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎక్సైజ్ కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న వాహనాలకు మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు,ఎక్సైజ్ శాఖ ఏఈఎస్ సమక్షంలో నిర్వహించిన ఈ వేలంలో మొత్తం 7 ద్విచక్ర వాహనాలను వేలం వేశారు,వేలం ద్వారా మొత్తం రూ.44,840లు సమకూరినట్లు బొమ్మనహాల్ సబ్ ఇన్‌స్పెక్టర్ నబిరసూల్ తెలిపారు,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం ఈ వేలం ప్రక్రియను నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

## మగ్గం చేనేత రైతన్నలకు.. నేతన్న సేవ అకౌంట్లో డబ్బులు జమ కాని నేతలకు ఆర్థిక సహాయం అందేలా.. కృషి చేస్తాం..: ముక్కా వరలక్ష్మి

**ఓబులవారిపల్లి మన జనప్రగతి ఆగస్టు 11:**-తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు పుల్లంపేట మండలాలకు సంబంధించిన చేనేత కార్మికులు నేతన్న సేవలో భాగంగా వారి ఖాతాలో ప్రభుత్వం అందించే ఆర్థిక భరోసా జమ కావడం లేదు అందుచేత మంగళవారం ముక్క వారి పల్లి గ్రామంలో టిడిపి ఇన్చార్జ్ కూడా చైర్మన్ గోపానంది రెడ్డి సతీమణి మొక్క వరలక్ష్మి రైతులతో సమావేశమై అర్హత ఉందా లేదా ఏవైనా సమస్యలతో అకౌంట్ లోకి జమ కాలేదా తదితర విషయాలను సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా సంభాషించి సమస్యను అడిగి తెలుసుకున్నారు చేనేత కార్మికుల అకౌంట్లో ప్రభుత్వం అందించే నేతన్న సేవా కార్యక్రమానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి మగ్గం కార్మికులకు ప్రభుత్వం నుంచి అందే ఆర్థిక సహాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174